


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 207, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 313 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## లక్ష కోట్లు వెనకేశారు..
## వరదబాధితులకు 2 వేల కోట్లు ఇవ్వొచ్చుగా

ప్రతిపక్ష నేతలపై విరుచుకుపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి

అమెరికాలో ఉన్న కేటీఆర్ ట్విట్టర్ లో రాజకీయం చేస్తున్నాడని ఫైర్

పువ్వాడ అజయ్ ఆక్రమణల గుట్టు తేల్చేద్దాం రమ్మంటూ హరీశ్ రావుకు సవాల్

కేంద్రం నుంచి నిధులు ఇప్పించాలంటూ ఈటల రాజేందర్ కు హితవు

**వరదల్లో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన విజ్ఞప్తి**



**హైదరాబాద్ :** 'పదేళ్ల పాలనలో రూ.లక్ష కోట్లు వెనకేశారు.. రాష్ట్ర ప్రజలు వరదలతో అతలాకుతలం అవుతున్న ఈ పరిస్థితిలో కనీసం రూ.2 వేల కోట్లన్నా సీఎం సహాయ నిధికి ఇవ్వొచ్చు కదా' అంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు. మంగళవారం ఉదయం రేవంత్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, బీజేపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పర్యటించి వరద సాయం చేయాలంటూ ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన విజ్ఞప్తి చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో కనీవినీ ఎరగని అవినీతి చోటుచేసుకుందన్నారు. కేసీఆర్ కుటుంబం వద్ద రూ.లక్ష కోట్లు ఉన్నాయని ఆరోపించారు. అందులో కనీసం రూ. వేల కోట్లు విరాళం ఇవ్వాలని హితవు పలికారు. రాష్ట్రంలో వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అమెరికాలో

వివరాలు 2లో..

### బంగాళాఖాతంలో గురువారం మరో అల్పపీడనం..



2

- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలుపడే అవకాశం
- ఎనిమిది జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- అధికారులను అప్రమత్తం చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలని



2

### బ్రూనైకు తొలి భారత ప్రధాని..
### ఆ రంగాలే టార్గెట్..!!

బ్రూనైకు తొలి ప్రధాని మోదీ

స్పేస్ డిఫెన్స్ రంగాలపై ఫోకస్

బ్రూనైలో భారతీయులు సంఖ్య

**న్యూఢిల్లీ, :** మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రధాని మోదీ పలు దేశాలతో సత్సంబంధాలు పెంపొందించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఉక్రెయిన్‌తో పాటు పలు దేశాల్లో పర్యటించి ఆ దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తాజాగా ప్రధాని మోదీ సెప్టెంబర్ 3,4వ తేదీల్లో బ్రూనై,సింగపూర్ దేశాల్లో పర్యటిస్తారు.

### అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తే... కేంద్రాన్ని నిలదీద్దాం
## రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్ రావు సూచన

- అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి సాయంపై కేంద్రాన్ని నిలదీద్దామన్న హరీశ్ రావు
- వర్షాలు, వరదలతో 30 మంది చనిపోతే 15 మంది చనిపోయినట్లు చెబుతున్నారని ఆగ్రహం



వివరాలు 2లో..

**హైదరాబాద్ :** తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగాభారీ ఆస్తి, ప్రాణనష్టం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఇద్దరు కుమార్తెలున్న జగన్...
### హీరోయిన్ జెత్వానీ గురించి ఎందుకు ఆలోచించలేదు

జెత్వానీని కట్టడి చేసేందుకు జగన్, జిందాల్ ప్లాన్ చేశారన్న షర్మిల

జగన్ కు తెలియకుండానే ఐఏఎస్ లు, ఐపీఎస్ లు వ్యవహరిస్తారా? అని ప్రశ్న

జెత్వానీ కోసం పోరాడేందుకు సిద్ధమని వ్యాఖ్య



వివరాలు 2లో..

**అమరావతి :** నటి కాదంబరి జెత్వానీని కట్టడి చేయడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్, పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్ కలిసి ప్లాన్ చేశారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు.

### 'మ్యాన్ మేడ్ డిజాస్టర్' అని దీన్ని అంటారు సార్



2

- నిన్న విజయవాడలో వరద ప్రాంతాల్లో జగన్ పర్యటన
- ఇది మానవ తప్పిదం అని వ్యాఖ్యలు
- అన్నమయ్య డ్యామ్ ప్రమాదాన్ని ప్రస్తావించిన నాగబాబు
- మీరు ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ అంటూ వ్యంగ్యం

**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ నిన్న విజయవాడలో వరద పరిస్థితులను పరిశీలించిన సందర్భంగా... ఈ వరదలు మానవ తప్పిదం వల్లే వచ్చాయని ఆరోపించడం తెలిసిందే.

## హైడ్రా వ్యవస్థ ఇకపై జిల్లాల్లోనూ..

### జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కేంద్రానికి రేవంత్ డిమాండ్

వరద ముంపు వేళ హైడ్రాపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

జిల్లాల వారీగా హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేస్తాం



2లో



**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా సంచలన ప్రకటన చేశారు. ప్రస్తుతం వరదలలో చిక్కుకున్న వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తున్న రేవంత్ రెడ్డి అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షించి ప్రజలకు భరోసా కల్పించడంతో పాటుగా అనేక కీలక ప్రకటనలు చేస్తున్నారు. నేడు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

### పవన్ కళ్యాణ్.. చేతకాకపోతే పదవి నుంచి తప్పుకో



**హైదరాబాద్ :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మంగళవారం విజయవాడ నగరంలో తీవ్రమైన వరద ప్రభావిత ప్రాంతం అయిన సింగ్ నగర్ లో పడవపై ప్రయాణిస్తూ ఆహార పొట్లాలను వరద బాధితులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. వరద బాధితులకు సహాయం చేయడం చేతకాకపోతే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. వరదల ధాటికి విజయవాడలో 2300 మంది మరణించారని అన్నారు. ఒక్కో మృతుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి కేంద్రం నుంచి పదివేల కోట్ల సహాయాన్ని తీసుకురావాలని పేర్కొన్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారి కోసం నగరంలోని మిగతావారు కూడా పనిచేసే మానవత్వం చాటుకోవాలని కోరారు పాల్. బుడమేరు కాలువకు వచ్చిన వరద కారణంగా ఎంతో మంది ఇల్లు నాశనం అయ్యాయని.. ఇల్లు నాశనం అయిన వారికి ఇల్లు కట్టించేలా తమతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.

## జగన్ ముందు అన్ని వివరాలు తెలుసుకోవాలి



**అమరావతి:** వరదలపై వైసీపీ అధినేత జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని... వరదకు సంబంధించిన పూర్తి వివరాలను ముందు ఆయన తెలుసుకోవాలని మంత్రి నారాయణ హితవు పలికారు. ఎప్పుడైనా ఇంత వరద వచ్చిందా? అనేది తెలుసుకోవాలని అన్నారు. భారీ వరదలు వచ్చినప్పుడుపరిస్థితులు ఎలా ఉంటాయో తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని చెప్పారు. ఎంత ఖర్చు అయినా బాధితులందరికీ ఆహారం కచ్చితంగా అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. వరద తగ్గిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారని చెప్పారు. ముఖ్యమంత్రి తాను నిద్రపోవడం లేదని, మమ్మల్ని నిద్రపోనివ్వడం లేదని అన్నారు. వరద బాధితులకు 6 లక్షలకు పైగా ఆహార ప్యాకెట్లు, మంచినీళ్లు అందించామని చెప్పారు. బుడమేరు మాత్రమే కాకుండా ఎక్కడైనా సరే ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సాయం అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

- ఎప్పుడైనా ఇంత వరద వచ్చిందా అనే విషయాన్ని జగన్ తెలుసుకోవాలని వ్యాఖ్య
- బాధితులందరికీ ఆహారం అందాలని సీఎం ఆదేశించారన్న నారాయణ
- 6 లక్షలకు పైగా ఆహార, నీళ్ల ప్యాకెట్లు అందించామని వెల్లడి

## వరద ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలి

- వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష
- 5 హెలికాప్టర్లతో ఆహార పంపిణీ చేపట్టినట్లు తెలిపిన అధికారులు
- టెలికాన్ఫరెన్స్ ద్వారా విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడిన ఏపీ సీఎం
- విజయవాడలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టిన పడవలు
- ఆ పడవలపై అనుమానాలు ఉన్నాయన్న చంద్రబాబు



2లో

అమరావతి: వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏ ఒక్కరూ ఆకలితో అలమటించే పరిస్థితి ఉండొద్దని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష జరిపారు. వరద బాధితులకు అందుతున్న సాయంపై ఆరా తీశారు. సహాయక విధుల్లో నిమగ్నమైన అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మంగళవారం ఉదయం నుంచి జరిగిన ఆహార పంపిణీ వివరాలపై అధికారులను ఆరా తీశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 5 హెలికాప్టర్లతో ఆహార పంపిణీ చేపట్టినట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..

### రెండు తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ భారీ విరాళం!



- వరద ముంపు ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తం
- వరద విపత్తు నుండి ఉపశమనం కోసం ప్రముఖుల విరాళాలు
- రెండు తెలుగు రాష్ట్రాలకు చెరో రూ. 50 లక్షల విరాళం ప్రకటించిన ఎన్టీఆర్

**హైదరాబాద్ :** భారీ వర్షాల కారణంగా పోటెత్తిన వరదలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ముంపు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



# లక్ష కోట్లు వెనకేశారు..

## వరదబాధితులకు 2 వేల కోట్లు ఇవ్వొచ్చుగా

### మొదటి పేజీ తరువాయి

అందులో కనీసం రూ. వేల కోట్లు విరాళం ఇవ్వాలని హితవు పలికారు. రాష్ట్రంలో వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అమెరికాలో పర్యటిస్తున్నారని విమర్శించారు. అక్కడి నుంచి ట్విట్టర్ లో రాజకీయం చేస్తున్నాడంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలను తిప్పికొడుతూ.. ఖమ్మంలో పువ్వాడ అజయ్ అక్రమాల గుట్టు తేల్చేద్దాం రమ్మంటూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. వరదల్లో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన విజ్ఞప్తిపై స్పందిస్తూ.. ఆ నిధులు కేంద్రం నుంచి మీరే ఇప్పించాలని కోరారు.

### మున్నేరు రిటైనింగ్ వాల్ పై త్వరలో నిర్ణయం..

మహబూబాబాద్ జిల్లాలో వరద నీటిలో కొట్టుకుపోయిన యువ శాస్త్రవేత్త కుటుంబాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండటం వల్లే పెద్ద నష్టం తప్పిందని రేవంత్ రెడ్డి చెప్పారు. విపత్తుకు కారణమైన మున్నేరు రిటైనింగ్ వాల్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో భారీగా దోపిడీ జరిగిందని ఆరోపించారు. అందుకే ఈ స్థాయిలో చెరువులు తెగాయని రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్తే... కేంద్రాన్ని నిలదీద్దాం

## రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్ రావు సూచన

### మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని సాయంపై నిలదీద్దామని సూచించారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ... వర్షాలు, వరదలతో 30 మంది చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం 15 అని చెబుతోందని మండిపడ్డారు. చనిపోయిన వారి సంఖ్యను కూడా తక్కువ చూపిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సాగర్ ఎడమ కాలువకు గండి పడిందన్నారు. వేలాది ఎకరాలు నీటమునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారన్నారు. నిత్యావసరాలు, వివిధ డాక్యుమెంట్లు, పుస్తకాలు కొట్టుకుపోయాయని తెలిపారు. వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఎందుకు పంపించలేదో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రాన్ని ఆదుకోవడంలో కేంద్రం విఫలమైందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూబాబాద్ ప్రజలు బలయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన వారికి తక్షణమే రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షం తగ్గి రెండు రోజులు అయినా విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదన్నారు. మంచినీరు, ఆహారం కూడా సరఫరా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'మ్యాన్ మేడ్ డిజాస్టర్' అని దీన్ని అంటారు సార్

### మొదటి పేజీ తరువాయి

ఈ వరదలు మానవ తప్పిదం వల్లే వచ్చాయని ఆరోపించడం తెలిసిందే. దీనిపై జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు స్పందించారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి కృష్ణా నది వరదల సందర్శనకు వచ్చారని, ఆ వరదలను మ్యాన్ మేడ్ డిజాస్టర్ (మానవ తప్పిదం కారణంగా ఏర్పడిన విపత్తు) అని సెలవిచ్చారని నాగబాబు వివరించారు. మూడేళ్ల కిందట అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయి 44 మంది మృత్యువాత పడ్డారని, 15 మంది జాడ లేదని వెల్లడించారు. ఐదు గ్రామాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, వందలాది పశువులు చనిపోయాయని తెలిపారు. నాడు ఎటు చూసినా కూలిన ఇళ్లు కనిపించాయని, ఇంకా అనేకమంది గుడారాల మధ్యనే నివసిస్తున్నారని నాగబాబు తెలిపారు. "చెయ్యేరులో పెద్ద ఎత్తున ఇసుక తవ్వుతారు. ఆ ఇసుక కోసం లారీలు నదిలోకి దిగుతాయి. డ్యామ్ గేట్లు ఎత్తితే ఆ లారీలు వరదలో చిక్కుకుపోతాయి. కాబట్టి... ఆ లారీలు నది నుంచి బయటికి వచ్చేంత వరకు డ్యామ్ గేట్లు ఎత్తనివ్వకుండా ఆపారన్నది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ లోపం వల్లనే అన్నమయ్య ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిందని పార్లమెంటులో నాటి కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఇది దేశంలో ఒక కేస్ స్టడీ అని కూడా ఆయన పేర్కొన్నారు. దీన్ని అంటారు సార్ మ్యాన్ మేడ్ డిజాస్టర్ అని. మీరు ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ కాబట్టి ఓసారి నేచురల్ డిజాస్టర్ కి, మ్యాన్ మేడ్ డిజాస్టర్ కి తేడా తెలుసుకోవాల్సిందిగా కోరుతున్నాను. మీరు డ్యామ్ గేటు సకాలంలో రిపేరు చేయకపోవడం వల్ల, మీ బృందం ఇసుక అక్రమంగా మితిమీరి రవాణా చేయడం వల్ల జరిగిన అన్నమయ్య డ్యామ్ ప్రమాదాన్ని మ్యాన్ మేడ్ డిజాస్టర్ అని అంటారని గమనించగలరు. వీలైతే ముంపు ప్రాంతాల్లో పర్యటించి, వరదల ద్వారా ఆస్తులు నష్టపోయిన బాధితులను ఆర్థికంగా ఆదుకుంటే బాగుంటుంది. విమర్శలే కాదు, విపత్తు సమయంలో వీలైన సాయం కూడా చేస్తే బాగుంటుందని విన్నవిస్తున్నాను... మీ నాగబాబు" అంటూ ట్వీట్ చేశారు.

# ఇద్దరు కుమార్తెలున్న జగన్...

## హీరోయిన్ జెత్వానీ గురించి ఎందుకు ఆలోచించలేదు

### మొదటి పేజీ తరువాయి

పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్ కలిసి ప్లాన్ చేశారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆరోపించారు. యాక్టింగ్ ఫీల్డ్ లోకి వచ్చి ఎదగాలనుకున్న జెత్వానీని మానసికంగా వేధించారని చెప్పారు. ఆమె కేసు పెట్టబోతే నిర్బంధించి వేధించారని అన్నారు. ఉన్నత కుటుంబానికి చెందిన జెత్వానీని ఇక్కడకు తీసుకొచ్చి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ కు తెలియకుండానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు వ్యవహరిస్తారా? అని షర్మిల ప్రశ్నించారు. ఇద్దరు కుమార్తెలు ఉన్న జగన్... జెత్వానీకి జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. సజ్జన్ జిందాల్ తో ఉన్న సాన్నిహిత్యాన్ని జగన్ గొప్పగా చెప్పుకున్నారని గుర్తు చేశారు. జిందాల్ కు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జగన్ ఎందుకు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. జెత్వానీకి అండగా ఉండి, ఆమె కోసం పోరాడేందుకు తాను సిద్ధమని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ పై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని షర్మిల విమర్శించారు. గత ఏడాది సీఎం హోదాలో స్టీల్ ప్లాంట్ కు జగన్ శంకుస్థాపన చేసినా... ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు. గుడ్లవల్లేరు కాలేజీలో సీక్రెట్ కెమెరాలు అనేది ఫేక్ ప్రచారం అని తాము భావిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తరపున తమ టీమ్స్ వెళ్లి సర్వే చేస్తే అంతా ఫేక్ అని తేలిందని వెల్లడించారు. కెమెరాలు పెట్టినట్టు ఎవరైనా నిజాలు బయటపెడితే బాధితుల తరపున పోరాడతామని చెప్పారు.

# రెండు తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ భారీ విరాళం!

### మొదటి పేజీ తరువాయి

జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికే ఇరు రాష్ట్రాలు సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో కొందరు ప్రముఖులు వరద బాధితులకు తమవంతు సాయం చేేందుకు ముందుకు వస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వైజయంతి మూవీస్ అధినేత అశ్వనీదత్ విరాళాలు ప్రకటించారు. తాజాగా యంగ్‌టైగర్ ఎన్టీఆర్ కూడా రెండు తెలుగు రాష్ట్రాలకు విరాళం ప్రకటించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ఒక పోస్ట్ పెట్టారు. "రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. అతిత్వరగా ఈ విపత్తు నుండి తెలుగు ప్రజలు కోలుకోవాలని నేను ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. వరద విపత్తు నుండి ఉపశమనం కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తీసుకొనే చర్యలకి సహాయపడాలని నా వంతుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరో రూ. 50 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాను" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు.

## వరద ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఆహారం అందాలి


ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు తిండి, నీరు లేకుండా ఉంటే కలిగే బాధను అర్థం చేసుకుని పనిచేయాలని చెప్పారు. బాధితులకు మూడు పూటలా ఆహారం అందించాలని, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లలేని చోట డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించాలని సూచించారు. వందకు వంద శాతం ఆహార పంపిణీ జరగాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ప్రకాశం బ్యారేజి గేట్లను ధ్వంసం చేసేందుకే ఆ పడవలు వదిలారా?

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకాశం బ్యారేజి గేట్లను కొన్ని పడవలు ఢీకొట్టడంపై స్పందించారు. ప్రకాశం బ్యారేజి గేట్లను ధ్వంసం చేసే ప్రణాళికలో భాగంగానే ఆ నాటు పడవలను వదిలారా? లేక, ఆ పడవలు ప్రమాదవశాత్తు వరద ప్రవాహానికి కొట్టుకువచ్చాయా? అనే అంశంపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్టు తెలిపారు. ఇక, వరద సహాయ కార్యక్రమాల్లో సరిగా పనిచేయని అధికారులు, రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటున్న వారు మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. ప్రస్తుత క్లిష్ట సమయంలో అధికారులు, అనధికారులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలని, కష్టంలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సురక్షిత ప్రాంతంలో ఉన్న వారు కనీసం ఒక్క కుటుంబానికైనా సాయం చేయాలని సూచించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకుంటూ, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. దయచేసి నిస్సహాయ స్థితిలో ఉన్న వారు మాత్రమే సాయం కోరాలని, తప్పుడు సమాచారం వల్ల సహాయ బృందాల సమయం వృథా అవుతుందని పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో గురువారం మరో అల్పపీడనం..

### మొదటి పేజీ తరువాయి



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలను వర్షాలు వీడడంలేదు. కుండపోత వర్షాలకు ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వరదలతో చాలామంది నిరాశ్రయులుగా మారారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు మరో హెచ్చరిక చేశారు. ఈ నెల 5న (గురువారం) బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని చెప్పారు. దీని ప్రభావం తెలుగు రాష్ట్రాలపైనే ఎక్కువగా ఉంటుందని, భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. ఈమేరకు హైదరాబాద్ వాతావరణ శాఖ సోమవారం బులెటిన్ విడుదల చేసింది.

అప్రమత్తమైన ప్రభుత్వం..

వాతావరణ శాఖ హెచ్చరికలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక సూచనలు చేశారు. ముందు జాగ్రత్తలు తీసుకుని నష్ట తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తపడాలన్నారు. సెలవులు పెట్టొద్దని, ప్రజలకు సేవలందించడంపై ఫోకస్ పెట్టాలని చెప్పారు. కాగా, వరదల పరిస్థితి, సహాయక చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా విద్యాసంస్థలకు సెలవుల విషయంలో అప్పటికప్పుడు నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు.

ఆ జిల్లాలు ఇవిగో ..

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్ జిల్లాలతో పాటు సిద్దిపేట్, మల్కాజిగిరి జిల్లాల్లోనూ కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మంగళవారం మొత్తం 11 జిల్లాల్లో మోస్తరుకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు తెలిపారు.

# బ్రూనైకు తొలి భారత ప్రధాని..ఆ రంగాలే టార్గెట్..!!

### మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఉక్రెయిన్‌తో పాటు పలు దేశాల్లో పర్యటించి ఆ దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. తాజాగా ప్రధాని మోదీ సెప్టెంబర్ 3,4వ తేదీల్లో బ్రూనై,సింగపూర్ దేశాల్లో పర్యటిస్తారు. ఈ రెండు దేశాల పర్యటనల్లో మోదీ ఏ అంశాలపై చర్చిస్తారు..?

బ్రూనైకు తొలి ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ బ్రూనై పర్యటనకు బయలుదేరి వెళ్లారు. బ్రూనైలో పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ నిలుస్తారు. ఈ పర్యటనలో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరపనుండటంతో ఇటు దేశీయ మీడియా అటు అంతర్జాతీయ మీడియా సైతం ఆసక్తి చూపుతున్నాయి. బ్రూనై సుల్తాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఆదేశంలో పర్యటించనున్నారు. భారత్ బ్రూనై దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మియన్మార్ వేదికగా 2014లో జరిగిన ఆసియన్ సదస్సులో బ్రూనై సుల్తాన్ హస్సనల్ బోల్కియాతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇక ఆ సమావేశం జరిగిన పదేళ్లకు మళ్లీ ప్రధాని మోదీ సుల్తాన్‌తో సమావేశం కానున్నారు. ఈ ఏడాది జూలైలో విదేశాంగ మంత్రి జైశంకర్ బ్రూనై విదేశాంగ



మంత్రితో లావోస్ వేదికగా జరిగిన ఆసియన్ సదస్సులో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఇరువురు కలిసి ఒక లోగో కూడా ఆ సమయంలో ఆవిష్కరించారు.

స్పేస్ డిఫెన్స్ రంగాలపై ఫోకస్

ఇక ప్రధాని మోదీ బ్రూనై పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతం, అంతరిక్షం మరియు రక్షణ రంగాల్లో సహాయసహకారాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. ఇప్పటికే అంతరిక్షరంగంలో భారత్ బ్రూనై దేశాల మధ్య చాలా ఒప్పందాలు ఉన్నాయి.బ్రూనైలో భారత్‌కు చెందిన టెలిమెట్రీ సంస్థ కూడా ఉంది. ఎనర్జీ భద్రతపై అంటే ముడిచమురు, హైడ్రోకార్బన్స్ రంగంలో దృఢమైన బంధం కోసం భారత్ బ్రూనై దేశాలు ఒక్కటి కానున్నాయి.

బ్రూనైలో భారతీయులు సంఖ్య

ప్రస్తుతానికి బ్రూనై నుంచి భారత్ 270 మిలియన్ డాలర్లు విలువ చేసే ముడిచమురును భారత్ దిగుమతి చేసుకుంటోంది. ఇక "యాక్ట్ ఈస్ట్ పాలసీ"కి భారత్‌కు మద్దతుగా బ్రూనై నిలిచింది. ఇక రక్షణ రంగానికి వస్తే బ్రూనైతో కలిసి సంయుక్తంగా డిఫెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా చర్చలు జరుపుతున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. భారత నావికా దళం కోస్ట్ గార్డ్ నౌకలు బ్రూనైకు తరచూ వెళుతుంటాయి. జూన్ 2024 బ్రూనైలో ఆదేశ త్రివిధ దళాలు నిర్వహించిన డిఫెన్స్ ఇండస్ట్రీ ఎక్స్‌పొజియన్‌లో భారత్‌కు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎంకేయూ లిమిటెడ్‌లు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా భారత్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సుల్తాన్ హాజీ హస్సనల్ బోల్కియా, క్రౌన్ ప్రిన్స్ అల్-ముహతదీ బిల్లాహ్ సందర్శించి భారత కంపెనీలపై ప్రశంసలు కురిపించారు. ఇక బ్రూనైలో 4,50,500 మందితో కూడిన జనాభా ఉండగా అందులో భారతీయుల సంఖ్య 14,500. వీరిలో చాలామంది ఆయిల్, గ్యాస్, కన్స్ట్రక్షన్, రీటెయిల్ బిజినెస్‌లో పనిచేస్తూ అక్కడే స్థిరపడిపోయారు.

# హైడ్రా వ్యవస్థ ఇకపై జిల్లాల్లోనూ..



### మొదటి పేజీ తరువాయి

నేడు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

కేంద్రానికి రేవంత్ డిమాండ్

వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం వెంటనే రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాలపై ఎప్పటికప్పుడు తనతో పాటు మంత్రులు సంబంధిత కలెక్టర్లు అధికారులతో మాట్లాడారని సర్కార్ అప్రమత్తంగా ఉన్నప్పటికీ కూడా జరగకూడని నష్టం జరిగిందని రేవంత్ రెడ్డి తెలిపారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి

వరదలలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు దెబ్బతిన్నాయని పేర్కొన్న ఆయన తక్షణ చర్యలు తీసుకోవడంతోనే భారీ ప్రాణ నష్టం తగ్గిందని ఈ విషయంలో రెవెన్యూ, పోలీస్ అధికారులను అభినందిస్తున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో వరద బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఆయన పేర్కొన్నారు. ప్రాథమికంగా రాష్ట్రవ్యాప్తంగా 30 వేల ఎకరాలలో పంట నష్టం జరిగినట్టుగా అంచనా వేశామన్నారు.

వరద ముంపు వేళ హైడ్రాపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

ప్రస్తుతం ఇంకా వరద సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయని స్పష్టం చేశారు. వరద నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానిని ఆహ్వానించినట్టుగా ఆయన తెలిపారు. చెరువులను కబ్జా చేయడం వలన ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని పేర్కొన్న రేవంత్ రెడ్డి ఆక్రమణలను అడ్డుకోవడానికి హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని ఒత్తిడులు వచ్చిన హైడ్రా ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

జిల్లాల వారీగా హైడ్రా తరహా వ్యవస్థ ఏర్పాటు చేస్తాం

ఇక హైడ్రాను జిల్లాలకు కూడా విస్తరించాలని డిమాండ్ వస్తోందని, త్వరలోనే జిల్లాలలో కూడా హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులు. చెరువుల భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. మొత్తంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తాజా వరద పరిస్థితుల నేపథ్యంలో జిల్లాల వారీగా హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, చెరువులు కుంటలు ఆక్రమించుకున్న అక్రమార్కుల భరతం పట్టి భవిష్యత్తులో ముంపు రాకుండా చూడాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది.

## రుణ మాఫీపై తుమ్మల నాగేశ్వర రావు కీలక ప్రకటన..!




**హైదరాబాద్ :** తెలంగాణలో రుణ మాఫీ కాక అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణ మాఫీ ఎప్పుడు చేస్తారో క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. రుణ మాఫీ కోసం రూ.31 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పిన ప్రభుత్వం రూ.18 వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్నా తమకు రుణ మాఫీ కాలేదని రైతులు వాపోతున్నారు. తమకు రుణ మాఫీ చేయకుంటే ప్రభుత్వ పతనం ఖాయమంటున్నారు. మరోవైపు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రైతుల వాదనకు భిన్నంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెబుతున్నారు. రైతు రుణ మాఫీ చేసినట్లుగా చెప్పుకుంటున్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేశామని వివరించారు. అయితే కొంత మందికి రుణ మాఫీ కాలేదని తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. త్వరలోనే వారికి కూడా రుణ మాఫీ చేస్తామని తెలిపారు. అయితే రుణ మాఫీ కాని వారు కొంత మంది కాదు లక్షల్లో ఉన్నట్లు బీజేపీ, బీఆర్ఎస్ చెబుతోంది. కొంత మందికి చేసి రుణ మాఫీ పూర్తి అయిపోయినట్లు కాంగ్రెస్ చంకలు గుద్దుకుంటుందని విమర్శించింది. రైతు రుణ మాఫీ చేయకుంటే కాంగ్రెస్ పని పడతామని హెచ్చరిస్తున్నాయి బీఆర్ఎస్, బీజేపీ. రుణ మాఫీపై త్వరలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లే అవకాశం ఉంది. ఏ పథకమైనా కొంత మందికి ఇచ్చి అందరికి ఇచ్చినట్లుగా కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటుందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు. నిజానికి చెప్పాలంటే.. చాలా మంది రైతులు రుణ మాఫీ కాలేదు. వారంతా వ్యవసాయ అధికారులు, బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## వరద బాధితులకు జగన్ భారీ సాయం



**అమరావతి :** కృష్ణా నదికి భారీ వరదలతో విజయవాడలో తలెత్తిన పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ సమీక్షించారు. అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నాయకులతో ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమయ్యారు. వరద ముంచెత్తిన ప్రాంతాల్లో ప్రభుత్వం ఎలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం లేదని, లక్షలాది మంది కనీసం ఆహారం, మంచినీరు కూడా దొరక్క నానా ఇబ్బంది పడుతున్నారని సమావేశంలో పలువురు నాయకులు వెల్లడించారు. కేవలం ప్రచార ఆర్భాటం తప్ప, వాస్తవంగా ఎలాంటి చర్యలు అక్కడ లేవని వారు తెలిపారు. వరద ప్రాంతాల్లో షో చేస్తూ, ఫోటోలకు ఫోజులు ఇస్తూ, సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారని, అధికార యంత్రాంగమంతా ఆయనతో ఉంటూ, ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని చెప్పారు. దీంతో వరద బాధితులు అనారోగ్యం పాలవుతున్నా, వారికి మందులు కూడా లభించడం లేదని, చివరకు పాలు కూడా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా, నిన్న (సోమవారం) తన పర్యటనలో వరద బాధితుల పడుతున్న కష్టాలను స్వయంగా చూశానన్న వైయస్ జగన్, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వల్ల ఘోర తప్పిదం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని, అయినా నింద తమపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆయన చెప్పారు. వరద బాధితుల కోసం పార్టీ తరపున కోటి రూపాయల సాయం ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అది ఏ రూపంలో, ఎలా ఇవ్వాలనేది పార్టీ నాయకులతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని జగన్ వివరించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు మెరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, కురసాల కన్నబాబు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కైలే అనిల్‌కుమార్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అడపా శేషు, పార్టీ నాయకుడు షేక్ ఆసిఫ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణాలకు బాలకృష్ణ భారీ విరాళం..



### తెలుగు ప్రజలపై భావోద్వేగం!

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో వరద బీభత్సాన్ని సృష్టించాయి. తెలంగాణ రాష్ట్రంలోని అనేక గ్రామాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎన్నడు లేని విధంగా విజయవాడ ను వరదలు ముంచేశాయి.

రెండు తెలుగురాష్ట్రాల్లోనూ వరద బీభత్సం

బుడమేరు పొంగడం వల్ల విజయవాడలోని అనేక కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇప్పటికే రెండు రాష్ట్రాలలోనూ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి వరద బాధితులను, పునరావాస కేంద్రాలకు తరలించి వారికి కావలసిన మౌలిక వసతులు కల్పించి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ,అధికార యంత్రాంగం.

వరదబాధితుల కోసం నేను సైతం అంటున్న బాలయ్య

ఇదిలా ఉంటే తాజాగా వరద బాధితులను ఆదుకోవడానికి తెలుగు సినీ పరిశ్రమ కదిలింది. ఇప్పటికే అశ్విని దత్ ఏపీ ప్రభుత్వానికి 25 లక్షల రూపాయలు వరద సాయం ప్రకటించి, ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తే, జూనియర్ ఎన్టీఆర్ 50 లక్షల రూపాయలు విరాళం ఇచ్చారు. ఇక తాజాగా హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితుల కోసం నేను సైతం అంటూ ముందుకు వచ్చారు.

ముఖ్యమంత్రుల సహాయ నిధికి భారీ విరాళం

ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక్కొక్కరికి 50 లక్షలు చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి 50 లక్షల రూపాయలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయలు ఇస్తున్నానని ప్రకటించారు. తెలుగు ప్రజలతో తమ కుటుంబానికి ఉన్న బంధం విడదీయరానిదని, తెలుగు ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని ఈ సందర్భంగా బాలకృష్ణ పేర్కొన్నారు.

తెలుగు ప్రజలకు సాయం అందించడం తన బాధ్యత అన్న బాలయ్య

తెలుగు రాష్ట్రాలు ప్రస్తుతం విపత్కర పరిస్థితుల్లో ఉన్నాయని, తెలుగు ప్రజలకు సాయం అందించడం తన బాధ్యత అని పేర్కొన్న బాలకృష్ణ అందుకే ఇరు రాష్ట్రాల ప్రజలకు నా వంతుగా చెరొక యాభై లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నానని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మళ్ళీ సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అంటూ భావోద్వేగ పోస్ట్ పెట్టారు నందమూరి బాలకృష్ణ.

## మంగళగిరి నీట మునిగితే లోకేష్ హైదరాబాద్ లో ఎంజాయ్ చేస్తున్నారు



**అమరావతి :** ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. విజయవాడ నగరం సింగ్ నగర్ లో వరద బాధితులు ఇప్పటికీ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలంగా మారిన విజయవాడలో ప్రజల కష్టాలను చూసి గుండె తరుక్కుపోతుందన్నారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు వరదల్లో చిక్కుకుపోయి అవస్థలు పడుతున్నారని.. కనీసం పసిబిడ్డలకు పాలు కూడా అందలేదన్నారు. ప్రజలు ఇన్ని కష్టాలు పడడానికి, ఇంతమంది ప్రాణాలు పోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని మండిపడ్డారు రోజా. బాధితుల మాటలు వింటుంటే నాలుగు రోజుల నుండి వాళ్ళు ఎంత నరకం అనుభవించారో అర్థం అవుతుందన్నారు. వర్షాలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కనీస భోజనం అందించడంలో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమయ్యారని దుయ్యబట్టారు. మంగళగిరి నీట మునిగితే లోకేష్ హైదరాబాద్ లో ఎంజాయ్ చేస్తున్నారని.. ఇప్పటికైనా ప్రజలను కాపాడాలని కోరారు. చంద్రబాబు ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలోనే ఇంత పెద్ద విపత్తు వచ్చినా.. ప్రజలను ఆదుకోలేకపోయారంటే ఇది ముమ్మాటికి ఈ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు.

# కిన్నెరసాని వాగులో గల్లంతయిన యువకులు

## గల్లంతయిన వారు మృతదేహాలు లభ్యం




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి లచ్చగూడెం గ్రామానికి చెందిన కోరం వెంకటేశ్వర్లు 30, దొడ్డా సాయి 25 లు గుండాల వైపు నుంచి మోటర్ సైకిల్ పై లచ్చగూడెం వస్తుండగా మొట్లగూడెం దగ్గర కిన్నెరసానివాగు దాటు తుండగా ప్రమాదవశత్తు వాగులో గల్లంతయ్యారు . స్థానిక ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టగా చింతకుంట సమీపంలో సాయి మరియు వెంకటేశ్వర్లు మృద్దేహాలు లభ్యమయ్యాయి సాయి భార్య ప్రస్తుతం గర్భవతి కాగా వెంకటేశ్వర్లు కు భార్య, ఏడాది వయసు ఉన్న కూతురు. ఉన్నారు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు ఇద్దరిదీ ఒకే గ్రామం కావడంతో గ్రామంలో కన్నీరు మున్నేరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు




# చెరువు మత్తడిని పరిశీలించిన

## అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లొ మున్సిపల్ లోని 17వ వార్డు మరియు 20వ వార్డులో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి వెంకట్రావు పెట్ చెరువు మత్తడి నుండి వచ్చే నీటి ప్రవాహాన్ని మరియు నేషనల్ హైవే డివైడర్ పైన నాటిన మొక్కలను కటింగ్ చేస్తుండగా పరిశీలించారు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హైవే డ్రైనేజ్ కాంట్రాక్టర్ కట్టకుండా వదిలిపెట్టిన డ్రైనేజీలు కట్టించాలని అధికారులకు ఆదేశించారు మురికి కాలువల చుట్టూ పెరిగి ఉన్న గడ్డిని తొలగించాలని డివైడర్ల మధ్యలో పూల మొక్కలు పెట్టాలని తెలిపినారు ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఉన్నచో అక్కడి ప్రజలను అప్రమత్తం చేయాలని పెద్దనాళాలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఇన్చార్జి సానిటరీఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు



# కొత్తగూడెం ఏరియాలోని వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రారంభించిన

## సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమమును కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ.02.09.2024 న సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం. షాలెం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ కార్యక్రమము తేదీ.02.09.2024 నుండి 12.09.2024 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ కు ఈ పది రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని సున్న ఆక్సిడెంట్ (ఎటువంటి ఆక్సిడెంట్ లేకుండా) కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణా కు సహకరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలన్నారు. ఎస్ఓపి (సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్)/ సిఓపి (కోడ్ ఒఫ్ ప్రాక్టీస్) లను తప్పక పాటించాలని మరియు వారి దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగి కి తెలియజేస్తూ వాటిని అనుసరిస్తూ ఎటువంటి ఆక్సిడెంట్ జరుగకుండా రక్షణతో బొగ్గు ఉత్పత్తి/రవాణా కు సహకరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జీఎం తో పాటు ఎస్.ఓ. టు జి.యం జీ.వి. కోటిరెడ్డి, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, వి.టి.సి ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టియుసి నుండి సిహెచ్ రాజయ్య, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఉపేందర్ బాబు, వి.టి.సి స్టాప్ మరియు శిక్షణకు వచ్చిన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన దళసభ్యులు మరియు మిలీషియా సభ్యులకు

## ప్రభుత్వం తరపున మంజూరైన రివార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కాలం చెల్లిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళసభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీషియా మరియు కమిటీ సభ్యులకు ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ చెక్కుల రూపంలో రివార్డ్ నగదును అందజేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి,వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషిచేయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టులు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసి ప్రజలకు మాయమాటలు చెప్పి బలవంతంగా పార్టీలోకి చేర్చుకుని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు.లొంగిపోయి సాధారణ జీవితం గలపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బంధుమిత్రుల ద్వారా గాని,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని, పోలీసు అధికారుల వద్ద గానీ నేరుగా లొంగిపోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్, దుమ్ముగూడెం సీఐ అశోక్,ఎస్సై వెంకటప్పయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలం గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ వారి సూచనలు




టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుంది ,ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అని టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ గణేష్ నవరాత్రుల కమిటీ మరియు గ్రామ పెద్దలకు పైన చెప్పిన విధంగా ప్రతి ఒక్క గణేష్ కమిటీ వారు పాటించాలని కోరారు

# కిన్నెరసాని ప్రాజెక్ట్ అధికారుల నిర్లక్ష్యంతోనే రైతులకు, ప్రజలకు నష్టం వాటిల్లింది

## నష్టపోయిన ప్రతికుటుంబాన్ని, రైతులను ఆదుకుంటాం. అధికారులతో కలిసి పాల్వంచ మున్సిపాలిటీ, గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ: కిన్నెరసాని ప్రాజెక్ట్ అధికారుల ముందస్తు హెచ్చరికలు జారీ చేయకుండా నిర్లక్ష్యం వహించడంతోనే వందలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయని, అనేక ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు చేరాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రెండో రోజు అధికారులతో కలిసి లిమున్సిపాలిటీ పరిధిలోని హమాలీ కాలనీ, ఇందిరానగర్ కాలనీ, తదితర లోతట్టు ప్రాంతాలు, మండల పరిధిలోని బసవతారక కాలనీ సోములగూడెం, రంగాపురం, నాగారం కాలనీ, నాగారం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అధికార యంత్రాంగం అంతా తక్షణమే నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లను, విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలని అధికారులను ఆదేశించారు. ముందస్తు సమాచారం అందించినప్పటికి సందర్శనకు గైర్హజరైన వివిధ శాఖల అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వేచేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. పాల్వంచ పట్టణ, మండల జరిగిన ముంపు పరిస్థితులను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నష్టపోయిన ప్రతికుటుంబాన్ని, రైతులను, ఇసుక మేట వేసి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఇండ్లుకోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. లిపర్యటనలో కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి, సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు అయితా గంగాధర్, తహశీల్దార్ వివేక్, ఎంపిడీవో కె. విజయభాస్కర్, మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, ఎంపీవో బి.నారాయణ, ఇరిగేషన్ శాఖ అధికారి దేవదాస్, చంద్రశేఖర్, రాథోడ్, విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఏఈ రవీందర్, పిఆర్డీఈ రామకృష్ణ, ఆర్అండ్ అధికారి డి. నాగేశ్వర్రావు, వ్యవసాయ శఖుఖ అధికారి శంభోశంకర, శఋూంతి, అటవీశాఖ అధికారి కృష్ణయ్య, సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వైస్. గిరి, ఎస్ఏ. రహిమాన్, కరీం, ఎస్.కె. కాసిం, వల్లపు యాకయ్య, కొంగర అప్పారావు, లాల్ పాషా, మాజీ సర్పంచులు బాదావత్ శ్రీను, బుక్య విజయ్, మాలోత్ హరి, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, బాణాత్ రంజిత్, రామకృష్ణ, వేములపల్లి రాజశేఖర్ రవీందర్, ఆదినారాయణ, జర్పుల మోహన్, రంగారావు, వీరన్న, వెంకటరమణ, చంచల్పురి శీను, సాయిలు శీను, ప్రేమ్ కుమార్, ఎరుకుల వెంకటేశ్వర్లు, బాదావత్ శీను, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రక్షణ సూత్రాలు పాటించండి, హెల్మెట్లు ధరించండి

## అప్రెంటిస్ ట్రైనీలకు సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఇంజినీర్ ల సూచన.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి వి కే వర్క్ షాప్ కొత్తగూడెం ఏరియా లో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షతన వర్క్ షాప్ డివైఎస్ఈ ఇంజినీర్ లు శంకర్ ,అనిల్ కుమార్, ఏ. ఉపేందర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరు కాగా అప్రెంటిస్ ట్రెయినీలకు వర్క్ షాప్ లో రక్షణ గా పని చేయుటకు మరియు వ్యక్తిగత రక్షణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రక్షణ మరియు హెల్మెట్ ల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇంజినీర్ లు మాట్లాడుతూ మనిషి యొక్క జీవితం చాల విలువైనది అని చిన్న చిన్న పొరపాట్ల వల్ల జీవితాలు పాడు చేసుకోకుండా రక్షణ పట్ల అనుక్షణం అప్రమత్తత ఉండాల్సిన అవసరం చాలా ఉంది అని తెలిపారు. వర్క్ షాప్ లోపల బయట కూడా రక్షణ సూత్రాలు ఖచ్చితంగా పాటిస్తూ ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ,సీట్ బెల్ట్ ధరిస్తూ ప్రమాధరహితంగా ఉండాలని తద్వారా ఆక్సిడెంట్ ల వల్ల జరిగే దుష్పరిణామాలు జీవితాంతం అనుభవించకుండా నివారించవచ్చని భవిష్యత్ లో ఏదేని ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు శారీరకంగా దృఢంగా ఉండి మెడికల్ అన్ఫిట్ కాకుండా ఉద్యోగాలు సంపాదించి దేశానికి మంచి సేవ చేయాలని కోరారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎన్నో కష్టనష్టాలు భరిస్తూ పిల్లలను పెంచి పోషించి ప్రయోజకులను చేయాలని కోరుకుంటారని కాబట్టి రక్షణ సూత్రాలు పాటిస్తూ హెల్మెట్ ధరిస్తూ వర్క్ షాప్ లో సేఫ్టీ గా పని చేస్తూ శిక్షణ పూర్తి అయ్యాక మంచి ఉద్యోగ అవకాశాలు సాధించి వారి యొక్క ఆశలను ఆశయాలను నెరవేర్చాలని అప్రెంటిస్ ట్రైనీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఐఎన్టియుసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, ఫోర్మన్ లు రమేష్, భాను చందర్ ఇన్చార్జి లు ఐమన్స్, యాకుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించి పోతున్న చెరువులను భూ కబ్జా దారుల నుండి కాపాడుకుందాం

## హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): ప్రకృతి ప్రేమికుడు ప్రజా హృదయం వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత మానుకోట వనజీవి వనమిత్ర దైద వెంకన్న స్రవంతి దంపతుల చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించగా విచ్చేసిన సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి కొమిరే ఉప్పలయ్య మాట్లాడుతూ పుట్టినరోజు పెళ్లిరోజు, రాఖీ రోజు, శుభ మరియు అశుభ కార్యక్రమాల వంటి రోజులలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతిని ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించే భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకుపోవాలని, స్వార్థపూరిత ప్రయోజనాల కోసము పర్యావరణ నాశనం చేయడం వలన ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని, భూ కబ్జా దారుల నుండి చెరువులు, కుంటలను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అని దానితో పాటుగా వన్య జీవుల పట్ల ప్రేమ దయ, సానుభూతి కలిగి ఉండాలని, మానుకోట ప్రాంతంలో పర్యావరణ కమిటీలను ఏర్పాటు చేసి మొక్కలు నాటి సంరక్షిస్తున్న దైద వెంకన్న తన చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరము ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కల ఉప్పలయ్య, జలగం వీరాస్వామి, దోసపాటి మల్లన్న, పిరోజ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు పై రాళ్లదాడి పిరికిపంద చర్య !!

## బిఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వర ప్రసాద్ గౌడ్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఖమ్మం వరద బాధితులను పరామర్శించడానికి వచ్చి నిత్యవసరాల సరుకులు పంచుతుంటే జీర్ణించుకో లేక కాంగ్రెస్ ప్రభుత్వం. గుండాలు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు సబితా ఇంద్రారెడ్డి పువ్వాడ అజయ్ కుమార్ కాన్వాయ్ పై రాళ్ల దాడి చేయడం ఏంటి టేకులపల్లి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్ గౌడ్ అన్నారు గత పది సంవత్సరాల లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి దాడులు చేయించలేదు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ప్రజాపాలన పేరు తో కాంగ్రెస్ రౌడీల పాలన చేస్తున్నారాని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక వరద బాధితులకు సాయం చేయలేక ఎమ్మెల్యేలపై దాడి చేయడం మంచి పద్ధతి కాదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను వారన్నారు.

# పోకాలేటి వరద లో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇటీవలే కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం, బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధి జగ్గు తండా గ్రామపంచాయతీలోని పాకాల ఏటి వద్ద గుర్తుపట్టలేని స్థితిలో లభ్యమైన మగ వ్యక్తి మృతదేహం ప్రస్తుతం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రి నందు భద్రపరిచి కేసు నమోదు చేశారని బయ్యారం పోలీసులు తెలియజేశారు.అతని యొక్క వివరాలు తెలిసిన యెడల ఈ కింది ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వగలరు బయ్యారం ఎస్సై 87126 56972 ,పిఎస్ బయ్యారం 871 265 6973.

# బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు:తాత గణేష్.



బయ్యారం,(గౌతమ్ న్యూస్): ఖమ్మం వరద బాధిత కుటుంబాలను పరామర్శించి,వారిలో మనో ధైర్యాన్ని కల్పించటానికి మంగళవారం ఖమ్మం వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హారీష్ రావు,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ. అజయ్ కుమార్, మాజీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు నామా నాగేశ్వరావు లపై కాంగ్రెస్ గుండాల దాడిని బి ఆర్ ఎస్ మండల పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు ఉండి కూడా వరద బాధితులకు సహాయం చేయలేక, ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన మా నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అని,సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే మా మంత్రులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి చర్య పిరికి పందల చర్య అని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా వరద బాధితులకు ఏం చేయలేక మా నాయకులపై ఈ దాడి చేశారని,వరద బాధితులను పరామర్శించి మనోధైర్యం ఇవ్వడానికి వచ్చిన బి అర్ ఎస్ నాయకులపై దాడీ చేస్తుంటే స్పందించని కాంగ్రెస్ పెద్దలు సిగ్గుపడాలని, బి ఆర్ ఎస్ నాయకులు ప్రజల్లోకొస్తే కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుందన్న అభద్రతా భావంతోనే కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని, భవిషత్ లో కాంగ్రెస్ పతనం ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధి చెప్పుతారని,ఇటువంటి దాడులు చేస్తూ మాది ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని వారు ఘాటుగా స్పందించారు,ఇటువంటి చర్యలను మేధావులు,విద్యార్థులు,ప్రజలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## భారీ విరాళం ప్రకటించిన ఎన్టీఆర్, విశ్వక్‌సేన్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): భారీ విరాళం ప్రకటించిన ఎన్టీఆర్, విశ్వక్‌సేన్ తెలుగు రాష్ట్రాలకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ విరాళం ప్రకటించారు. తెలంగాణకు రూ.50 లక్షలు, ఏపీకి రూ.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు మంగళవారం ట్వీట్ చేశారు. 'భారీ వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న బీభత్సం నన్ను ఎంతగానో కలచివేసింది. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను.' అని ఎన్టీఆర్ తెలిపారు. మరోవైపు టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కూడా ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5 లక్షలు విరాళం అందజేశారు.

## గుంతలను సత్వరమే పూడ్చండి..

### మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని రోడ్లపై రాళ్లుండొద్దని, గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని అధికారులను మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఆదేశించారు. కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రామ్(సీఆర్ఎంపీ) పథకంలో భాగంగా చేపట్టి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం మాసబ్‌ట్యాంక్‌లోని టీయూఎఫ్ఐడీసీ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులు, టీయూఎఫ్ఐడీసీ ఇంజనీర్లు, సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో సీఆర్ఎంపీ, ఎస్ఆర్‌డీపీ, ఎస్ఎన్‌డీపీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సర్కిళ్ల పరిధిలో పర్యవేక్షక, కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏజెన్సీ ప్రతినిధులు ఉదయం పూట క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనులు చేపట్టక ముందు, పూర్తి అయిన తర్వాత ఫొటోలు, ప్రజల ఫీడ్‌బ్యాక్‌తో స్లైడ్‌లను వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేయాలని సూచించారు. ఇప్పటి వరకూ పూర్తి అయిన పనులకు సంబంధించి ఏజెన్సీలు ఆడిట్ రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. థర్డ్ పార్టీ ఏజెన్సీలతో కూడా ఆడిట్ చేయించాలని చెప్పారు.

## సీజనల్ వ్యాధులపై ఇంటింటా సర్వే

### పిహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ప్రస్థుతం వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. ఖానాపురం మండలంలోని పలు గ్రామాలలో హెల్త్ క్యాంపులు , హౌస్ టు హౌస్ ఫివర్ సర్వే నిర్వహించారు. కొత్తూరు సబ్ సెంటర్ లోని రాగంపేటలో ,పల్లె డాక్టర్ డాక్టర్ కల్పన ,అశోక్ నగర్ లోని చిలకమ్మ తండాలో పల్లె డాక్టర్ రాకేష్ ధర్మ రావు పేటలో పల్లె డాక్టర్ డాక్టర్ సునీతలువైద్య శిబిరాలుఏర్పాటు చేసి బిపి, షుగర్ పరీక్షలు మరియు జ్వర పరీక్షలు చేసి మందులు అందజేశారు. రాగంపేటలోవైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో వచ్చే వైరల్ ఫీవర్స్ దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ చికెన్





గునియా లాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ,ఏఎన్ఎమ్ లు రజిత,సుజాత ,రమఆశాలు సంధ్య, సులోచన సుమలత వెంకటమ్మ, కౌసల్య, భారతి, సుజాత ,పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మృతుల పార్థివ దేహాలను సందర్శించి నివాళులర్పించి పాడే మోసిన చిలువేరు సమ్మి గౌడ్

### సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మలిశెట్టి వీరయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేశారు

### మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చిన – చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): కేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలనీకి చెందిన సింగంశెట్టి కృష్ణమూర్తి వారి కుమారులు బ్రతుకుతెరువు కోసం అంబేద్కర్ సెంటర్లో కుసుమ శ్రీ కంగన్ హాల్ పెట్టుకుని వారి కుటుంబం జీవనం కొనసాగిస్తుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఉధృతిలో షాపులోని సరుకులనన్నీ కొట్టుకొని పోగా నష్టం జరిగిందన్న బాధలో గుండెపోటుకు గురై మృతి చెందగా మంగళవారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులు మృతుని భార్య లక్ష్మి, కుమారులు అనిల్ మధుకర్ కుమార్తెలు మణెమ్మ శ్రీలత



లను పరామర్శించి ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, అదేవిధంగా జమలాపురం గ్రామంకి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ, కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండి ఆర్థికంగా తోడ్పడుతానని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్. పరామర్శ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, ఖాసీం, ఆగే చిన్న వెంకన్న, మదార్, జల్లంపల్లి సుధాకర్, జల్లంపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. మానుకోట జిల్లా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడమే కాక మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని, భరోసా కల్పించి నేడు వీరయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, పద్మశాలి సంఘం మండలం అధ్యక్షులు సామల నర్సయ్య, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్ లు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న



తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తున్నారని, నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, గండి వీరేందర్, కొండేటి కళాధర్, పి. ప్రశాంత్ గౌడ్, గాజుల ఆశిష్ తేజ, ఎస్కే.అమీర్, కీర్తి సమ్మయ్య, గుండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య పెద్ద బంధం చెరువు ను పరిశీలించిన సిపిఐ ప్రతినిధి బృందం

మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా అయోధ్య గ్రామపంచాయతీలోని తెగి నష్టపోయిన పెద్ద బంధం చెరువు బాధిత రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ నష్ట పోయిన అయోధ్య రైతులను ఆదుకోవాలి. ధ్వంసమైన చెరువు కట్టను పంట పొలాలను అయోధ్య పెద్ద బంధం చెరువు కట్ట నిర్మాణంలో పునర్నిర్మాణ పనుల నిర్లక్ష్య నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి సంబంధిత కాంట్రాక్టర్ అధికారుల బాధ్యులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి. మానుకోట మండలం అయోధ్య పెద్ద బంధం చెరువును సిపిఐ ప్రతినిధి బృందం నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారథి ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెగిన చెరువును ధ్వంచమైన పంట పొలాలను పరిశీలించి పంట నష్టపోయిన రైతులను ఓదార్చి వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలతో అయోధ్య గ్రామంలోని పెద్ద బంధం చెరువు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాంట్రాక్టర్ మరియు సంబంధిత అధికారుల పనితురు ఇవ్వాలని, పెద్ద బంధం చెరువు గండిపడడంతో కింద ఉన్నటువంటి ఇసుక దుబ్బలతో పూర్తిగా ధ్వంసమై ఆ నీటి ఉధృతి వెంకయ్య తండా మీదుగా గేటు తండాకు అక్కడ ఉన్నటువంటి ట్రాక్ పూర్తిగా కృంగిపోవడంతో రైలు రాకపోకలు కూడా నిలిచిపోయాయని అటు అయోధ్య రైతాంగం నీట మునిగిన పరిస్థితి ఏర్పడిందని, ధ్వంసమైన పంట పొలాల ను వెంటనే అధికారులు పరిశీలించి రైతులను ఆదుకోవాలని, ఇప్పటివరకు ఇరిగేషన్ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం అగ్రికల్చర్ అధికారులు సమీక్షించకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి వీటికి



కారణమైనటువంటి చర్యలను గుర్తించి అక్కడి రైతులకు తగు న్యాయం చేసి పంట నష్టపోయిన రైతాంగాన్నిప్రభుత్వ ఆదుకోవాలని, 100 ఏళ్ల చెరువు కట్టను అక్కడి కాంట్రాక్టర్ తవ్వి రోడ్డు వెడల్పు పనుల పేరిట కట్టను ధ్వంసం చేయడంతో ఈ యొక్క దుస్థితి ఏర్పడిందని అక్కడి ప్రజలు వాపోతున్నారని, తక్షణమే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో కట్లోజు పాండురంగచారీ, తండా సందీప్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, మాలోతు రవీందర్, పబ్బతి మురళి, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, దొనికిని రమేష్, కటకం రాములు, మొగుల్లా చిన్న సోమయ్య, చెక్కల ఉప్పలయ్య, చెక్కల శ్రీనివాస్, సిలువేరు భద్రయ్య, చెక్కల వీరన్న, మొగుళ్ళ పెద్ద సోమయ్య, కన్నం కృష్ణ, కట్లోజు వెంకటాచారి, గడ్డం వెంకన్న కూతురు సోమయ్య, మొగుళ్ల లక్ష్మణ్, మొగుళ్ల రవి, గుణగంటి అజయ్, తండా సతీష్, గుణగంటి శేఖర్, మునందర్, అయోధ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరద కారణంగా నష్టపోయిన కుటుంబాలని పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

### భారీ వర్షాల, వరదల నేపథ్యంలో జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లాలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది. సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి, బాదితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి. మరిపెడ – పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి. ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపిస్తాం. చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారం. పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ, కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం. ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక



సహాయం అందిస్తాం. పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం. ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు, సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశం. మానుకోట జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు, జిల్లాలో 4గురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం. సీతారాం తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం, జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం. వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి, దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్ధరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహాలో జిల్లాలో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం. చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి. అక్రమ నిర్మణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి. ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి. ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం. జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం. పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం. వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం. వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు, మేకలు, గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం. వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం. ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం. హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు. వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే



ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాలికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో-ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లాలో జరిగిన ప్రాణ, పశు, ఆస్తి, పంట, రోడ్లు, చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన తక్కళ్ళపల్లి



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో నర్సంపేట నియోజకవర్గం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మునిగిపోయిన పంట చేన్లను, లో లెవెల్ వంతెనను పరిశీలించిన వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ పాకాల వాగు వెంబడి సుమారు 300 ఎకరాలు నీట మునిగి దెబ్బతిన్నాయన్నారు. పాకాల వాగుపై లో లెవెల్ వంతెన వలన నర్సంపేట- కొత్తగూడెం ప్రధాన హరహదారి రాకపోకలు బంద్ అయ్యాయి. పంట నష్ట పరిహారం , హై లెవెల్ వంతెన కొరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఈసందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్ ,అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, సొసైటీ డైరెక్టర జాడి అచ్చుత్ , యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుస మునీందర్ ఎస్ సీ సెల్ గ్రామ అధ్యక్షులు జాడి వెంకటేష్ , పేండ్లి రాజు కర్ల రాజేందర్ ,వేంపల్లి సాయి, కొట్టెం నర్సయ్య. జోగ దేవేందర్, గట్టి రవి, వేంపల్లి నరసయ్య, రమణ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టాన్ని త్వరగా అంచనా వేయండి..

### మంత్రి ఉత్తమ్ కీలక ఆదేశాలు



సూర్యాపేట : తెలంగాణలో నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు కుండపోతగా కురుస్తుండటంతో రాష్ట్రంలోని ప్రధాన చెరువులు అన్ని పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సహాయక చర్యల్లో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు(మంగళవారం) విస్తృతంగా పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. హుజుర్‌నగర్ పట్టణంలోని దద్దనాల చెరువు, బురుగ్గడ్డ గ్రామంలోని నల్ల చెరువును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. చెరువుకింద పొలాలు ఇసుక మేటలతో, రాళ్లు రప్పలతో, మట్టి దిబ్బలతో నిండిపోయిన అంశంపై నష్టం తాలూకు వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మఠంపల్లి మండలం చౌటపల్లి ఊర చెరువును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మఠంపల్లి మండలంలో వర్షపు ఉధృతికి దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి బాదితులకు అండగా ఉంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ నేతలపై దాడి మంత్రి తుమ్మల ఏమన్నారంటే..?

ఖమ్మం: బీఆర్ఎస్ మాజీమంత్రులపై దాడులు స్థానిక నేతల మధ్య గొడవలు అని మంత్రి తుమ్మలనాగేశ్వరరావు తెలిపారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలకు తెలుసునని స్పష్టం చేశారు. చిల్లర గొడవలతో రాజకీయం కరెక్ట్ కాదని హెచ్చరించారు. ఎవ్వరు ప్రేరేపించినా దాడులు సరైంది కాదని అన్నారు. వరద బాధితులకు సహాయ చర్యలు చేసే క్రమంలో రాజకీయ వివాదాలు మంచిది కాదని తేల్చిచెప్పారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాగ్దానంతో రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రాజెక్టులు నిండి రైతులు సంతోషంగా ఉన్నవేళ భారీ వర్షాలు ఉపద్రవంలా వచ్చాయని ఆందోళనవ వ్యక్తం చేశారు. మున్నేరు ప్రాంతంలో 40 సెంటి మీటర్ల వర్షం ఈ వందేళ్లలో ఎన్నడూ కురవలేదని వివరించారు. రైతుల చేతికి పంట అందే దశలో పంటలు నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. కోటి 18 లక్షల ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయని చెప్పారు. లక్షన్నర ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వాపోయారు. విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో పంట నష్టం ఎక్కువగా వాటిల్లిందని చెప్పారు. ఖమ్మం మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఖమ్మం పది డివిజన్స్‌లో వరద ముంపు వాటిల్లిందని అన్నారు. ఈ రోజులోగా శానిటేషన్ మంచినీరు సరఫరా అవుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని వివరించారు. వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ సాగుతుందని తెలిపారు. వరద బాధితులకు పలు స్వచ్ఛంద సంస్థలు భోజనాలు అందిస్తున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఎల్లంపల్లి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేస్తాంఫ మంత్రి శ్రీధర్ బాబు

మంచిర్యాల : శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోని పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. వరదల నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగానే తాము పర్యటిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఈ ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు, ప్రారంభోత్సవం కూడా జరుపలేదని విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్: పట్టణంలో 2053 వరకు తాగునీటి సమస్యలు లేకుండా చేసేందుకు రూ. 110 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వాతావరణశాఖ సూచనతో మరో రెండుమూడు రోజులు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలు, ఆక్రమణలపై అదికారులు వివరాలు సేకరిస్తున్నారని చెప్పారు. మహబూబ్ నగర్ పట్టణంలో కూడా హైడ్రా తరహా చర్యలు చేపడతామని తెలిపారు. రాజకీయ జోక్యం లేకుంటే అధికారులు వారిపని వాళ్లు చేసుకుంటారని స్పష్టం చేశారు.. అధికారుల పనిలో తమ జోక్యం ఉండదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## జమ్మూకాశ్మీర్‌లో మోడీ ఎన్నికల ప్రచారం.. ఎప్పటినుంచంటే..!



ప్రధాని మోడీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. బ్రూనై, సింగపూర్ టూర్‌కు వెళ్లారు. అక్కడ నుంచి రాగానే జమ్మూకాశ్మీర్‌లో ప్రధాని ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి ఎన్నికల ప్రచారంలో మోడీ పాల్గొననున్నారు. మూడు ఎన్నికల ర్యాలీల్లో ప్రధాని పాల్గొంటారని, జమ్మూ ప్రాంతంలో రెండు చోట్ల, కశ్మీర్‌లో ఒక చోట బీజేపీ అభ్యర్థుల తరఫున ప్రధాని ప్రచారం సాగిస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. 370వ అధికరణ రద్దు, అనంతరం జరిగిన అభివృద్ధి, జమ్మూకశ్మీర్‌లో తొలిసారి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సీట్ల కోటా కల్పించడం వంటి అంశాలే ప్రచారాస్త్రాలుగా ప్రధాని పర్యటన ఉంటుందని తెలుస్తోంది. డీలిమిటేషన్ తర్వాత 43 అసెంబ్లీ స్థానాలైన జమ్మూలో కనీసం 35 సీట్లు గెలుచుకుని, కశ్మీర్‌లో తగినన్ని సీట్లు దక్కించుకోవడం ద్వారా ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించాలని బీజేపీ పట్టుదలగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు విడతలుగా సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన పోలింగ్ జరుగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఇక హర్యానాలో ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 5న ఇక్కడ ఓటింగ్ జరగనుంది. ఇక్కడ కూడా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మరోసారి అధికారం కోసం ప్రయత్నిస్తోంది. అలాగే ఇండియా కూటమి కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది.

# శ్రమ బీసీలది.. సంపద వాళ్ళకు



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఎ సమానత్వ సమాజంలోనైనా అన్ని వర్గాల మధ్య అధికారం సమానంగా పంచబడాలి. 'మెజార్టీ ఈజ్ లా' అన్నప్పుడు మెజారిటీ ప్రజల భాగస్వామ్యం లేకుండా ప్రజాస్వామ్యం ఎలా విజయం సాధించగలుగుతుంది? ఎస్సీ, ఎస్టీలకు 14% , 7% రాజకీయ రిజర్వేషన్ల మూలన రాష్ట్రపతి, ఉపప్రధాని, లోక్‌సభ స్పీకర్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వంటి పదవుల దాకా వారికి వెళ్లే అవకాశం ఏర్పడింది. అయితే జనాభాలో మెజారిటీగా 56% ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేనందున వల్లనే నేటికీ ఆ స్థాయికి చేరుకోలేకపోతున్నామన్న ఆవేదన ప్రతి బీసీ కులాల హృదయాల్లో ఉంది. వీరికి రాజకీయ పాలనాధికారం కేవలం ముఖ్యమంత్రులుగానో, మంత్రులుగానో పని చేయడం ద్వారా మాత్రమే కాదు.. రాజకీయంగా చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన సీట్ల వాటా పొందినప్పుడే మాత్రమే నిజమైన అభివృద్ధి జరుగుతుంది. దేశంలో ఉన్న దాదాపు 2600 బీసీ కులాల్లో స్వాతంత్ర్యం వచ్చిన ఈ 78 సంవత్సరాలలో కేవలం 65 కులాలు మాత్రమే పార్లమెంట్, అసెంబ్లీలోలలో అడుగు పెట్టాయి. పార్లమెంటులో 15% కూడా బీసీల బలం లేదు. ఇందులో యూపీ, బిహార్, తమిళనాడు నుంచి మాత్రమే బీసీ ఎంపీలు ఎక్కువ. 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేకపోవడం గమనార్హం. మొదటి నుంచి కూడా చాలా ప్రధాన పార్టీలు వీరికి కొన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం, విద్య, ఉద్యోగాలలో బొటాబొటి రిజర్వేషన్లు కల్పించడం, కొన్ని అప్రధానమైన శాఖలు ఇచ్చి తమ ప్రచారానికి వాడుకుని వదిలేస్తున్నాయి. ఇలాంటి జిమ్మిక్కులు బీసీల సమస్యలను పరిష్కరించలేవు. బీసీల వెనుకబాటుతనాన్ని తొలగించవు. రాజకీయ సీట్ల రిజర్వేషన్లు బీసీలకు అధికారానికి ప్రవేశ ద్వారం. కాబట్టి బీసీలకు రాజకీయ స్థానాల్లో రిజర్వేషన్లు తప్పనిసరి. వెనుకబడిన తరగతులకు సీట్లు రిజర్వ్ చేయకపోవడంతో బీసీ అభ్యర్థులు రాజకీయంగా, ఆర్థికంగా బలంగా ఉన్న అగ్రకులాల అభ్యర్థులతో పోటీ పడలేక మధ్యలోనే అపజయాలను మూటగట్టుకున్నారు.

### కనీస అవసరాలు పొందలేక..

భారతదేశంలోని అగ్రవర్ణాల బిలియనీర్లు మాత్రం బాగా అభివృద్ధి చెందుతుండగా, మరోపక్క భారతదేశంలోని పేదలు ముఖ్యంగా బీసీ కులాలు జీవించడానికి కనీస అవసరాలు కూడా నేటికీ కూడా పొందలేకపోతున్నారు. భారతీయ అసమానతలపై 2023 ఆక్స్‌ఫామ్ నివేదిక చూస్తే సాధారణ పరిశీలన శక్తి ఉన్న ఎవరికైనా ఆశ్చర్యం కలిగించదు. భారతదేశ జనాభాలో 1 శాతం మంది జాతీయ సంపదలో 40.5 శాతం కలిగి ఉన్నారు. దేశంలోని మొత్తం వస్తువుల, సేవల పన్ను (జీఎస్‌టీ)లో దాదాపు 64% జనాభా దిగువన ఉన్న 50% ప్రజల నుండి వచ్చింది. అయితే 4% మాత్రమే టాప్ 10% నుండి వచ్చినట్లు నివేదిక పేర్కొంది. దేశంలో ఇప్పటికీ ప్రపంచంలో అత్యధికంగా 228.9 మిలియన్ల మంది పేదలు ఉన్నారు. భారతదేశంలోని మొత్తం బిలియనీర్ల సంఖ్య 2020లో 102 నుండి 2022 నాటికి 166కి పెరిగింది. మహమ్మారి నవంబర్ 2022 వరకు ప్రారంభమైనప్పటి నుండి, భారతదేశంలోని బిలియనీర్లు తమ సంపద రోజుకు 121 శాతం లేదా రూ. 3,608 కోట్లకు పెరిగింది. భారతదేశంలోని 100 మంది ధనవంతుల మొత్తం సంపద రూ.54.12 లక్షల కోట్లకు చేరుకుంది. అనగా ఇది మొత్తం కేంద్ర బడ్జెట్‌కు ఒక ఏడాదిన్నర బడ్జెట్‌కు పూర్తి నిధులు అందించగలదు.

### పెరిగిపోతున్న అసమానత్వం..

భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగానే కాదు, అత్యంత అసమాన దేశాలలో కూడా ముందున్న దేశంగా పరిగణిస్తారు. దేశంలోని అట్టడుగు సంపదకు చెందిన వారిలో అత్యధిక శాతం అట్టడుగు వర్గాలకు చెందినవారే కావడం గమనార్హం. భారతదేశంలో ఆరోగ్య వ్యయం భారీగా పెరిగిపోతోంది. వైద్య ఖర్చులు, పాఠశాల విద్యను భరించగలిగే స్తోమత, కుటుంబ సామర్థ్యం లేకుండా పేదరికంలోకి నెట్టేస్తున్నాయి. వనరుల అన్యాయమైన పంపిణీ, సామాజిక, ఆర్థిక అసమానతలు, వారసత్వం ద్వారా సృష్టించబడిన సంపదలో అధిక భాగాన్ని ధనవంతుల చేతుల్లోకి వెళ్లిపోవడం వల్ల బీసీ పేదలు ఇప్పటికీ కనీస వేతనం కూడా సంపాదించలేక పోతున్నారు. దోచి దాచిపెట్టే అవినీతి రాజకీయ వ్యవస్థల ములంగా బీసీల బతుకులు ఆగమాగం అవుతున్నాయి. పెరుగుతున్న ఈ అంతరాలు, అసమానతలు అసహనానికి దారితీసే పెను ప్రమాదం లేకపోలేదు.

### వాటా లేకపోతే ఎదగలేరు..

విద్యా, సామాజిక, ఆర్థిక, రాజకీయ హోదా వంటి అన్ని రంగాలలో బీసీలు అనాదిగా వివక్షకు గురవుతున్నారు. ఈ భారీ వివక్షను తొలగించేందుకు వెనుక బడిన తరగతులకు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేయడం అధికారం, హోదాను అనుభవించడం కోసం కాదు. వెనుకబడిన తరగతులు ధనిక ఉన్నత వర్గాలతో పోటీ పడాలని చెప్పడం. సహజ న్యాయం కోసం పోటీ ఇద్దరు సమానుల మధ్య ఉండాలి. అసమానతల మధ్య కాదు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే, వారు అభివృద్ధి చెందలేరు. సామాజికంగా, ఆర్థికంగా పురోగమించలేవు. ఆకలితో, పేదరికంతో బాధపడుతున్న వెనుకబడ్డ ప్రజలు, సమాజంలో వారి దీర్ఘకాల సమాన వాటాను కలిగి ఉండటం, జనాభాలో 56% ఉన్న వెనుకబడిన తరగతులు చట్టాల నిర్ణయంలో పాల్గొనడం ఏకైక అంతిమ లక్ష్యం సాధించేందుకు చట్టసభల్లో ప్రాతినిధ్యం చాలా అవసరం. లేకుంటే భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా వెలుగొందాలన్న లక్ష్యం నెరవేరదు.

# ఫామ్ హౌస్‌లో పడుకున్నోడిలా కాను..

## చెప్పిందే చేస్తా.. సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం (గౌతమ్ న్యూస్): చరిత్రలో ఎన్నడూ కనివిని ఎరుగన్నంత ఉపద్రవం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ ఖమ్మంలో మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ఆపదలో ఉన్న తెలంగాణ ప్రజలను ఆదుకుంటామని.. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్నోడిలా కాదని పరోక్షంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. తాను చెప్పిందే చేస్తానని.. చేసేదే చెబుతానని వెల్లడించారు. తక్షణ సాయంగా బాధితుల ఇంటికి బియ్యం, ఇతర నిత్యావసరాలతో పాటు పదివేల రూపాయలు పంపిస్తున్నానని తెలిపారు. తెలంగాణకు వరదల కారణంగా రూ.5438 కోట్ల నష్టం జరిగిందని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

### మోదీని కలుస్తా :

పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటుందని రేవంత్ అన్నారు. ప్రతి ఒక్క రైతును ఆదుకుంటుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. అమెరికా పోయి కూర్చున్నోడు తలకాయ లేకుండా మాట్లాడుతుండని విమర్శించారు. ఇప్పటికే ప్రధానమంత్రికి లేఖ ద్వారా జరిగిన నష్టాన్ని వివరించానని రేవంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి న్యాయం చేయాలని ప్రధాని మోదీని వెళ్లి కలుస్తానన్నారు. అనుక్షణం ఈ రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామన్నారు. ఈ మేరకు అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు.



గ్రామాలకు ప్రత్యేక బృందాలను పంపుతున్నామని రేవంత్ తెలిపారు. శానిటేషన్ దగ్గర నుంచి ప్రతి ఒక్క కుటుంబం తిరిగి కోలుకునే వరకూ అండగా నిలబడతామని వెల్లడించారు.

### మనం మెరుగే..

పక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మనం చాలా మెరుగ్గా పని చేస్తామని రేవంత్ తెలిపారు. విపత్తు నుంచి ప్రజలు కాపాడుకునేందుకు అవసరమైన అన్ని రకాల వ్యవస్థలను అప్రమత్తం చేసి ఉంచామన్నారు. పనికి మాలినోడు.. తలకాయ లేనోడు అమెరికాలో కూర్చొని ఏదో మాట్లాడుతున్నాడని విమర్శించారు. 80,000 పుస్తకాలు చదివినోడు ఫామ్ హౌస్‌లో పడుకున్నాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగితే ప్రతిపక్షంలో ఉన్నోడు నోరు మెదపలేకపోతున్నాడని విమర్శించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ప్రజలు అధైర్పడాల్సిన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందని రేవంత్ భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వ్యవస్థలను చక్కదిద్దేందుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతుందన్నారు. హైడ్రా ఆగదని.. ముందుకెళుతుందన్నారు. హైదరాబాద్ పట్టణాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. నిపుణులు.. అనుభవజ్ఞులు.. ఇంజనీర్లతో మాట్లాడుతున్నామన్నారు. తప్పనిసరిగా హైదరాబాద్‌ను మార్చి చూపిస్తామని రేవంత్ తెలిపారు.

# శాస్త్రీయ విద్య సాధనే ధ్యేయంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేద్దాం

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు

హన్మకొండ (గౌతమ్ న్యూస్): విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధనే ధ్యేయంగా విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండలోని అశోక సెంటర్ లో పి.డి.ఎస్.యు. 50వ వార్షికోత్సవ సభలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ భారత విప్లవ విద్యార్థి ఉద్యమ చరిత్రలో పి.డి.ఎస్.యు. ప్రత్యేక చరిత్ర కలిగి ఉన్నదని, జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న లాంటి ఎందరో వీరులు విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్య, సమ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరులయ్యారని గుర్తు చేశారు. 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ ,తాడిత, పీడిత వర్గాలకు ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ,దేశంలో ప్రభుత్వాలు విద్యారంగ బాధ్యత నుండి క్రమంగా తప్పుకోవడంతో





విద్యారంగం పూర్తిగా ప్రైవేట్ ,కార్పొరేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లి వ్యాపారమయం అయ్యిందని, పేద వర్గాలకు విద్యారంగం అందని ద్రాక్షల పాలకులు మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 12, 13 తేదీల నాటికి పి.డి.ఎస్.యు. ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నా సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సభలు, సమావేశాలు, గ్రూప్ మీటింగ్స్ విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ నగర కమిటీ నాయకులు రవి, అభిషేక్, అఖిల్ ,కె.కళ్యాణ్ వర్షిత్, కే కేశవ్, బి.రాజ్ కుమార్, చరణ్ ,సయ్యద్ అజహార్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు మహేష్ బాబు భారీ విరాళం..ఏపీ, తెలంగాణకు వేరు వేరుగా



భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆదుకునేందుకు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ముందుకొచ్చారు.మహేష్ బాబు రెండు తెలుగు రాష్ట్రాల వరద బాధితుల సహాయం నిమిత్తం రూ.కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు, వరద బీభత్సానికి వేలాది మంది ప్రజలు నిరాశ్రయులు అవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్న మహేష్ బాబు.. నా వంతు బాధ్యతగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితి నుండి త్వరగా బయటపడాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాలకు తక్షణ సహాయం అందించడానికి ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలకు సమిష్టిగా మద్దతు ఇద్దాం.. ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నానని మహేష్ బాబు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. వరదల వల్ల అతలకుతలం అయిన తెలుగు రాష్ట్రాలను ఆదుకునేందుకు టాలీవుడ్ సినీ హీరోలు ముందుకు వస్తున్నారు. పలువురు సినీ ప్రముఖులు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయనిధికి విరాళాలు ప్రకటిస్తున్నారు. జూ.ఎన్టీఆర్ ఇరు రాష్ట్రాల సీఎం సహాయనిధికి చెరో రూ. 50 లక్షల చొప్పున కోటి విరాళం అందచేశారు.విశ్వక్ సేన్ రెండు రాష్ట్రాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 10 లక్షల విరాళం ఇచ్చారు. రాష్ట్రానికి రూ.15 లక్షల చొప్పున సిద్ధూ జొన్నలగడ్డ రూ. 30 లక్షల విరాళం సీఎం సహాయనిధికి అందించారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, నిర్మాతలైన రాధాకృష్ణ, నాగవంశీ. ముగ్గురు కలిపి రెండు రాష్ట్రాలకు రూ.25 లక్షల చొప్పున రూ.50 లక్షలు ప్రకటించారు. దర్శకుడు వెంకీ అట్లూరి రూ. 5 లక్షల చొప్పున రూ.10 లక్షల విరాళం అందజేశారు. ఏపీ సీఎం సహాయనిధికి రూ.25 లక్షలు విరాళం ప్రకటించారు నిర్మాత అశ్వినీదత్. నందమూరి బాలకృష్ణ రూ.50 లక్షల చొప్పు రూ.కోటి విరాళం అందజేశారు.

## భారీ వర్షాలతో రూ.5438 కోట్ల నష్టం..!



**హైదరాబాద్, :** భారీ వర్షాలతో తెలంగాణ ప్రజలు అల్లాడిపోయారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. ఈ భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చాలా చోట్ల పంటలు దెబ్బతిన్నాయి. పలు చోట్ల పంట పొలాలపై ఇసుక మేటలు వేసింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు గండి పడి పంటలు మునిగిపోయాయి. అలాగే చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. పలు చోట్ల వంతెనలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నారు. తెలంగాణలో భారీ వర్షాలతో రూ.5438 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర సీఎంవో ఒక ప్రకటన చేసింది. వర్షాలతో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయని రోడ్లు భవనాల శాఖ పేర్కొంది. రోడ్ల దెబ్బతినడంతో రూ. 2,362 కోట్లు నష్టం జరిగినట్లు వివరించారు. స్తంభాలు విరిగిపోవడం. వైర్లు తెగిపోవడంతో విద్యుత్ శాఖ కూడా నష్టపోయింది. విద్యుత్ శాఖకు రూ. రూ. 175 కోట్ల నష్టం వాటినట్లు అంచనా వేశారు. పంటలు దెబ్బతినడం రూ.415 కోట్లు నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. పంట అంచనా ఇంకా పెరిగే అవకాశం ఉంది. నీటి పారుదల శాఖకు రూ. 629 కోట్లు, పంచాయతీరాజ్ – గ్రామీణాభివృద్ధికి రూ.170 కోట్లు, వైద్య, ఆరోగ్యశాఖకు రూ.12 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.25 కోట్లు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు రూ.1150 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అయితే పంట నష్టపోయిన రైతులకు తెలంగాణ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఎకరాకు రూ.10 చొప్పున పంటనష్ట పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. భారీ వర్షాల నేపథ్యంలో 110 సహాయ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. 4000 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వివరించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తున్నారు. బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అటు ఏపీలో కూడా భారీ వర్షాల కారణంగా ఆర్థిక, ప్రాణం నష్టం వాటిల్లింది.

### సాగర్ ఎడమ కాలువ వరద బాధితులను
## పరామర్శించిన బీఆర్ఎస్ బృందం



**హైదరాబాద్, :** సాగర్ ఎడమ కాలువ వరద ప్రభావంతో.. నీట మునిగిన ప్రాంతాలను బీఆర్ఎస్ నేతల బృందం పరిశీలించింది. వరద ప్రభావిత ప్రాంతాలను మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. పంట నష్టపోయిన రైతులను హరీష్ రావు పరామర్శించారు. ప్రజలు ధైర్యం కోల్పోవద్దని.. తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వరదలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని విమర్శించారు. ఆపత్కాలంలో రాజకీయాలు చేయాల్సిన అవసరం తమకు లేదని.. జగదీష్ రెడ్డి తెలిపారు. బాధల్లో ఉన్న ప్రజలకు ధైర్యం చెప్పాల్సిన సీఎం రేవంత్ రెడ్డి.. రెండు రోజులు పత్తా లేకుండా పోయి తన తప్పును దాచిపెట్టుకోడానికి కేసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఖమ్మంలో కాల్వకట్ట దెబ్బతినడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని.. బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన మంత్రులు ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకుపోయేందుకు కాలువ కట్ట మీద పోలీసులను పెట్టి తూములు మూసివేసి గేట్లకు వెల్డింగ్ చేసి నీళ్లు పోకుండా చేశారు. గేట్లకు వెల్డింగ్ చేయడం వల్ల కట్ట కొట్టుకుపోయిందని రైతులు ఆధారాలు చూపిస్తున్నారు. ఇది ప్రకృతి విలయంతో తెగిన కాలువ కాదు. కేవలం అధికార పార్టీ మంత్రులు చేసిన నిర్వాకం వల్లే తెగిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

## ఆక్రమణల వల్లే.. ఖమ్మంలో భారీ వరదలు: సీఎం రేవంత్



**హైదరాబాద్, :** ఖమ్మం జిల్లా వరదల్లో మునిగిపోవడానికి ఆక్రమణలే ప్రధాన కారణమని సీఎం రేవంత్ అన్నారు. ఆక్రమణలు పెరగడంతో ఖమ్మం వరద ముంపునకు గురైందని అన్నారు. అయితే ప్రభుత్వ ముందుచూపు వల్లే ప్రాణనష్టం తగ్గిందని అన్నారు. ఖమ్మంలో మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 75 ఏళ్లలో తొలిసారిగా ఖమ్మంలో 42 సెంటీమీటర్ల వర్షం కురిసిందన్నారు. మున్నేరు ప్రహరీ గోడ ఎత్తు పెంచేందుకు ఇంజినీర్లతో చర్చలు జరుపుతామని సీఎం తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌ల సహకారంతో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే హరీష్‌పై కూడా రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వరదలపై హరీష్ అనవసర వ్యాఖ్యలు చేశారన్నారు. కేసీఆర్ కుటుంబం దగ్గర లక్ష కోట్ల రూపాయలు ఉన్నాయని, సీఎంఆర్‌ఎఫ్‌కు రూ.2 వేల కోట్ల నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ అన్నారు. విపత్తుపై ప్రధాని మోదీ స్పందించాలని కోరారు. వరదల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు పెట్టాలని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహను ఆదేశించినట్టు చెప్పారు. మిషన్ కాకతీయలో జరిగిన దోపిడీ వల్లే చెరువు కట్టలు తెగిపోయాయని రేవంత్ ఆరోపించారు. అమెరికాలో ఉన్న కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. వరదలపై బీఆర్ఎస్ నేతలు తల, తోక లేకుండా మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. తాను ఫాంహౌస్‌లో పడుకునే వాడిలా కాదు అని కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. కష్టాల్లో ఉన్న ప్రజలను కనీసం కన్నెత్తి కూడా చూడలేదని మండిపడ్డారు. ప్రజలను కాపాడుకునేందుకు కష్టపడుతున్నామని తెలిపారు. కేంద్రం నుంచి సాయం కూడా కోరామని వివరించారు.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. వారి అకౌంట్లలోకి డబ్బులు



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో బకాయి పెట్టిన పాఠశాలల ఆయాలు, వాచ్‌మెన్ల జీతాలను విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో స్కూళ్లలో ఆయాలు, వాచ్‌మెన్‌లకు జీతాలను పెండింగ్ పెట్టారని.. టాయిలెట్ క్లీనింగ్ మెటీరియల్‌కు కూడా నిధులివ్వలేదని.. ఇటీవల పాఠశాల విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేశ్ జీతాల బకాయిలు విడుదల చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఆ మేరకు నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు స్కూళ్లలో ఉన్న ఆయాలు, వాచ్‌మెన్ల జీతాల కోసం రూ.64.38 కోట్లు విడుదల చేశారు. అలాగే టాయిలెట్ల కీనింగ్ మెటీరియల్ బకాయిలను కూడా విడుదల చేశారు. ఇవి రూ.25.52 కోట్లు కాగా.. మొత్తం కలిపి రూ.89.9 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. జీతాలు, టాయిలెట్ల క్లీనింగ్ మెటీరియల్ బకాయిల చెల్లింపుపై మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జీవో కాపీని కూడా జత చేశారు. ఈ క్రమంలోనే గత ప్రభుత్వంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. నాడు-నేడు పేరుతో గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వేలకోట్లను దిగమింగిందంటూ ఆరోపించారు. ఆయాలు, వాచ్‌మెన్లకు కూడా జీతాలు ఇవ్వకుండా బకాయిలు పెట్టడం ఏంటని మండిపడ్డారు. చివరకు టాయ్‌లెట్ క్లీనింగ్ మెటీరియల్ కు కూడా నిధులు ఇవ్వకవడం దారుణమని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

# తగ్గిన దేశ జీడీపీ వృద్ధి రేటు.. కారణాలు..




భారత? స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తగ్గినట్లు రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఈ తగ్గుదలను ముందుగానే ఊహించినట్లు ఆర్‌బీఐ పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రాజెక్టలపై పెట్టే వ్యయం తగ్గడం వల్లనే ఇలా జీడీపీ ముందగమనంలో ఉందని స్పష్టం చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశ వాస్తవ జీడీపీ(ద్రవ్యోల్బణాన్ని పరిగణించిన తర్వాత) వృద్ధి రేటు 6.7 శాతంగా నమోదైంది. గతేడాది సరాసరి అన్ని త్రైమాసికాల్లో కలిపి ఇది 8 శాతంగా ఉంది. ఈసారి జీడీపీ తగ్గడానికి వ్యవసాయం, సేవల రంగం ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి మెరుగవడం కొంత జీడీపీకి ఊతమిచ్చిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దేశ జనాభాలో అత్యధికంగా ప్రాథమిక రంగాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అంటే వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెల పెంపకం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారు. ఈ రంగం జీడీపీ వృద్ధిని వెనక్కులాగడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. ప్రాథమిక రంగంతోపాటు సేవల రంగం కూడా జీడీపీ వృద్ధిని వెనక్కి లాగినట్లు ఆర్‌బీఐ తెలిపింది. సేవల రంగంలో వాణిజ్యం, రవాణా, బ్యాంకులు, హెూటళ్లు, స్థిరాస్తి.. వంటి విభాగాలు వస్తాయి. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో సేవల రంగం 7.2 శాతం వృద్ధి నమోదు చేసింది. ఇది గతేడాది పది శాతంగా ఉంది. ఇదిలాఉండగా, ఇప్పటికే అమలవుతున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, ఇతర పథకాలు, పెరుగుతున్న వ్యయ సామర్థ్యం వల్ల పారిశ్రామిక రంగం వృద్ధి పథంలో దూసుకుపోతోంది. గతేడాది ఐదు శాతంగా ఉన్న ఈ రంగం వృద్ధి ఈసారి ఏడు శాతానికి చేరింది.

### సంపద వృద్ధిలో టాప్ 10 దేశాలు

దేశ వృద్ధిలో సింహభాగం ప్రాథమిక, సేవల రంగాలదే. కాబట్టి వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో విశేష వృద్ధితోపాటు సేవల రంగంలో మెరుగైన ఫలితాలు నమోదైతేనే జీడీపీ గాడిలో పడుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రభుత్వం ఆయా రంగాల్లో ప్రోత్సాహకాలు పెంచాలని చెబుతున్నారు. దేశంలోని యువతకు ఆ రంగాల్లో పనిచేసేలా నైపుణ్యాలు అందించి మరింత ఉత్పాదకతను పెంచాలని సూచిస్తున్నారు.

### ఆహారభద్రతకు మరింత ఊపు
### 7 పథకాలకు కేంద్రం ఆమోదం
### రూ.14,000 కోట్ల వ్యయం
### రూ.2,817 కోట్లతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్

# సాగుకు భారీ ఊతం




న్యూఢిల్లీ: వ్యవసాయ రంగానికి ఊతమివ్వడంతో పాటు ఆహార భద్రతను మరింత పెంచే లక్ష్యంతో రూ.14 వేల కోట్లతో ఏడు నూతన సాగు పథకాలకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో సోమవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే వీటి లక్ష్యమని కేంద్ర ఐటీ, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. కేబినెట్ నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు. తాజా పథకాలు సాగులో మరిన్ని పరిశోధనలతో పాటు సహజ వనరుల నిర్వహణ, వ్యవసాయ రంగంలో డిజిటైజేషన్ తదితరాలకు మరింత దోహదపడతాయని తెలిపారు.

### ఆ ఏడు పథకాలివే...

1. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (రూ.2,817 కోట్లు). 2. ఆహార, పౌష్టిక భద్రత (రూ.3,979 కోట్లు). 3. వ్యవసాయ విద్య, నిర్వహణ (రూ.2,291 కోట్లు). 4. ఉద్యాన ప్రణాళిక (రూ.860 కోట్లు). 5. పశు ఆరోగ్య నిర్వహణ, ఉత్పాదకత (రూ.1,702 కోట్లు). 6. కృషీ విజ్ఞాన కేంద్రాల బలోపేతం (రూ.1,202 కోట్లు). 7. సహజ వనరుల నిర్వహణ (రూ.1,115 కోట్లు).

### ప్రతి రైతుకూ డిజిటల్ ఐడీ!

వ్యవసాయ రంగంలో డిజిటల్ ఇన్నొవేషన్లకు మరింత మద్దతిచ్చేందుకు ఉద్దేశించిన డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌కు రూ.2,817 కోట్లను కేటాయించారు. దీనికి మొత్తమ్మీద రూ.20,817 కోట్లు కేటాయించాలన్నది లక్ష్యం. ఇందులో భాగంగా డిజిటల్ మౌలిక సదుపాయాల (డీపీఐ) మెరుగుదల, డిజిటల్ విధానంలో సాధారణ సాగు అంచనాల సర్వే (డీజీసీఈఎస్) అమలుతో వంటి ఐటీ ఆధారిత చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడతాయి. దీని కింద అగ్రిస్టాక్, కృషీ డెసిషన్ సపోర్ట్ సిస్టం, సాయిల్ ప్రొఫైల్ మ్యాపింగ్ పేరిట మూడు డీపీఐలను రూపొందించనున్నారు. ‘‘వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్నిరకాల సమాచారాన్నీ విశ్వసనీయమైన రీతిలో నిరంతరం రైతులకు అందుబాటులో ఉంచేందుకు ఇవి తోడ్పడతాయి. వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవమే దీని లక్ష్యం’’ అని కేంద్రం వెల్లడించింది. ‘అగ్రిస్టాక్‌లో భాగంగా ప్రతి రైతుకూ ఆధార్ మాదిరిగా ఒక డిజిటల్ ఐడీ కేటాయిస్తారు. దీన్ని రైతు గుర్తింపు (కిసాన్ కీ పెహచాన్)గా పేర్కొంటారు. అందులోకి లాగిన్ అయిన మీదట సాగుకు సంబంధించిన సమస్త సమాచారమూ అందుబాటులో ఉంటుంది. రాష్ట్ర భూ రికార్డులు, పంట సాగుతో పాటు పథకాలు, భూములు, కుటుంబం తదితర వివరాలన్నింటినీ చూడవచ్చు. ప్రతి సీజన్‌లోనూ రైతులు సాగు చేసిన పంటల వివరాలను మొబైల్ ఆధారిత భూసర్వేల ద్వారా ఇందులో ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు. అంటే ఇది డిజిటల్ పంట సర్వే లాంటిది’’ అని వివరించింది. దీనికోసం ఇప్పటిదాకా కేంద్ర వ్యవసాయ శాఖతో 19 రాష్ట్రాలు ఒప్పందం కుదుర్చుకున్నట్టు వెల్లడించింది.

### రూ.26 వేల కోట్లతో వాయుసేనకు 240 ఏరో ఇంజన్లు

వైమానిక దళానికి సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానాల కోసం రూ.26 వేల కోట్లతో హెచ్ఏఎల్ నుంచి 240 ఏరో ఇంజన్లు సమకూర్చుకునేందుకు కూడా భద్రత వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. వచ్చే ఏడాది మొదలై ఎనిమిదేళ్లలో హెచ్ఏఎల్ వీటిని పూర్తిస్థాయిలో అందజేస్తుందని కేంద్రం ఒక ప్రకటనలో పేర్కొంది.

### కేంద్ర కేబినెట్ ఇతర నిర్ణయాలు:

గుజరాత్‌లోని సనంద్‌లో రోజుకు 63 లక్షల చిప్స్ తయారీ సామర్థ్యంతో కూడిన సెమీకండక్టర్ల యూనిట్ ఏర్పాటుకు కైన్స్ సెమీకాన్ చేసిన ప్రతిపాదనకు ఆమోదం. దీని అంచనా వ్యయం రూ.3,307 కోట్లు. 309 కిలోమీటర్ల ముంబై-ఇండోర్ నూతన రైల్వే లైన్‌కు కేబినెట్ పచ్చజెండా ఊపింది. స్వచ్ఛ ఆర్థిక వ్యవస్థ లక్ష్యసాధనకు 14 సభ్య దేశాలతో కూడిన ఇండో పసిఫిక్ ఎకనమిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రాస్పరిటీ (ఐపీఈఎఫ్) భేటీలో చేసిన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపింది.

- హరియాణాలో సంకుల సమరం
- బీజేపీ కంచుకోటల్లో కాంగ్రెస్ పాగా
- ఒకట్రెండు చోట్ల జేజేపీ గట్టి పోటీ
- ప్రధాన ప్రాంతాల్లో ఓటు షిఫ్టే కీలకం
- హరియాణా అసెంబ్లీ ఎన్నికల బరిలో అధికార బీజేపీ, కాంగ్రెస్ నువ్వా, నేనా అన్నట్టుగా తలపడుతున్నాయి.

# బీజేపీ, కాంగ్రెస్... నువ్వా నేనా



అయితే ఇటీవలి లోక్‌సభ ఎన్ని కల్లో మెరుగైన ప్రదర్శనతో జోరుమీదున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికార పార్టీకి ముచ్చెమటలే పట్టిస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ వ్యతిరేకత, రైతుల ఆగ్రహం వంటివి బీజేపీని కుంగదీస్తున్నాయి. వీటిని గరిష్ఠంగా సొమ్ము చేసుకునే ప్రయత్నాలకు హస్తం పార్టీ పదును పెడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతాలవారీగా చూస్తే పలు కంచుకోటల్లో బీజేపీకి ఎదురుగాలి వీస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఆ మేరకు ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు స్థానిక పార్టీ జేజేపీ పుంజుకుంటూ కమలానికి గట్టి సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయంగా కీలకమైన ప్రాంతాల్లో ఈసారి ‘ఓటు షిఫ్టు’ ఎలా ఉండనుందన్నది తుది ఫలితాలను శాసించే అవకాశాలు కన్పిస్తున్నాయి...

### బీజేపీ నేల చూపులు...

2019 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిపత్యం ప్రదర్శించిన బీజేపీ, ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం కీలక అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓట్ల శాతాన్ని బాగా కోల్పోయింది. ఉదాహరణకు ఫిరోజ్‌పూర్ జిర్కా, నూహ్ అసెంబ్లీ స్థానాల పరిధిలో బీజేపీకి ఏకంగా 16 శాతం చొప్పున ఓట్లు తగ్గాయి. మరోవైపు నారాయణ్‌గఢ్ వంటి చోట్ల పార్టీ ఓటు శాతం 14 శాతానికి పైగా పెరిగినా పెద్దగా లాభం లేకపోయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలకు పదింటినీ ఒడిసిపట్టగా తాజా ఎన్నికల్లో వాటిలో సగం సీట్లకు కోత పడింది.

### కాంగ్రెస్ పైపైకి...

కాంగ్రెస్ మాత్రం ఈ లోక్‌సభ ఎన్నికల్లో పలు అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓట్ల శాతాన్ని భారీగా పెంచుకుని లాభపడింది. 2019 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఆ పార్టీకి అంబాలా కంటోన్మెంట్ స్థానంలో ఏకంగా 39.8 శాతం, అంబాలా సిటీలో 36.6 శాతం చొప్పున ఓట్లు పెరిగాయి! ఓట్ల శాతం తగ్గిన అసెంబ్లీ స్థానాల్లోనూ కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ నష్టం జరగకపోవడం విశేషం. ఉదాహరణకు పంచ్‌కులలో 4.5 శాతం, కాల్కాలో 2 శాతం మాత్రమే ఓట్లు తగ్గాయి. దాంతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటూ గెలవలేక చతికిలపడ్డ కాంగ్రెస్, తాజా ఎన్నికల్లో ఐదు స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ భారీగా పుంజుకుంటున్న కీలక ప్రాంతాలు:బాగ్రీ, జాట్‌లాండ్ వీటిలో 2019 అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగింది. బీజేపీ గట్టి పోటీ ఎదుర్కొంటున్నకంచుకోటలు: అహిర్వాల్, జీటీ రోడ్ బెల్ట్ ఈ రెండు ప్రాంతాల్లో ఇప్పటికీ బీజేపీ ఆధిపత్యమే సాగుతున్నా 2019 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ ఓట్ల శాతంలో తగ్గుదల నమోదైంది.

### బీజేపీకి ఓట్లు బాగా తగ్గిన ప్రాంతం: బ్రజ్

అహిర్వాల్, జీటీ రోడ్ బెల్ట్ ప్రాంతాల్లో బీజేపీ పటిష్ఠంగానే కన్పిస్తున్నా జాట్‌లాండ్, బాగ్రీల్లో కాంగ్రెస్ దూసుకుపోతోంది. బ్రజ్ ప్రాంతంలో ఇరు పార్టీలూ గట్టిగా తలపడుతున్నాయి. దాంతో అందరి దృష్టీ అక్టోబర్ 5న జరిగే పోలింగ్ మీదే ఉంది!

### ప్రస్తుత పరిస్థితి...

పోలింగ్‌కు ఇంకా నెల రోజులే ఉన్న తరుణంలో బీజేపీ, కాంగ్రెస్ రెండూ తమ కంచుకోటలపై పట్టు మరింత పెంచుకోవడంతో పాటు బలహీపడుతున్న ప్రాంతాల్లో నష్టాలను కట్టడి చేయడంపై ప్రధానంగా దృష్టి సారించాయి. అయితే క్రమంగా బలపడుతున్న జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) నుంచి రెండు పార్టీలకూ గట్టి పోటీ ఎదురవుతోంది. ముఖ్యంగా జాట్‌లాండ్, బాగ్రీ ప్రాంతాల్లో జేజేపీ జోరు మీదుంది. ఈ నేపథ్యంలో హరియాణాలో ఈ దఫా అసెంబ్లీ ఎన్నికలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత హెూరాహెూరీగా సాగడం ఖాయంగా కన్పిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీలవారీ ఓటింగ్ శాతాన్ని బట్టి చూసినా అదే తేటతెల్లమవుతోంది. అదే ట్రెండు కొనసాగితే 2019లో మాదిరిగానే ఈసారి కూడా హంగ్ అసెంబ్లీ ఏర్పడ్డా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జాట్‌లాండ్, బాగ్రీ ప్రాంతాల్లో ఎవరిది పై చేయి అవుతుందనే దాన్నిబట్టి తుది ఫలితం ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు.

### అంకెల్లో...

90 అసెంబ్లీ స్థానాలకు గాను 2024 లోక్‌సభ ఎన్నికల్లో 74 స్థానాల పరిధిలో బీజేపీ ఓట్ల శాతం కాస్తో కూస్తో పెరిగింది. కానీ 16 అసెంబ్లీ స్థానాల పరిధిలో బీజేపీకి ఓట్ల శాతం బాగా తగ్గింది. దాంతో 2019 ఎన్నికలతో పోలిస్తే ఏకంగా 5 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్‌కు బీజేపీ కోల్పోయింది. మరోవైపు కాంగ్రెస్ బాగా పుంజుకుంది. పోటీ చేసిన 81 సీట్లకు గాను 68 చోట్ల ఓట్ల శాతాన్ని బాగా పెంచుకుంది. దాంతో 13 అసెంబ్లీ స్థానాల పరిధిలో ఓట్ల శాతం కాస్త తగ్గినా ఏకంగా 5 లోక్‌సభ సీట్లు ఒడిసిపట్టగలిగింది.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## తెలంగాణలో భారీ వర్షాలు.. రంగంలోకి రాములమ్మ!



హైదరాబాద్, :తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. తెలంగాణలో రానున్న మరో రెండు రోజులపాటు చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలపై స్పందిస్తూ సూచనలు చేశారు కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి. ఈ మేరకు ఆమె ట్వీట్ చేస్తూ.. " ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నేలలు భారీ వర్షాలు, వరదలతో తల్లడిల్లుతున్నయి . బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాలతో పాటు మన వంతుగా అప్రమత్తతతో ఉండాలి. మనము, మన కుటుంబాలు, మన ఇరుగుపొరుగువారు ప్రమాదాల బారిన పడకుండా ఈ కింద తెలిపిన సూచనలు పాటిద్దాం అందరం భద్రంగా ఉండేలా చూసుకుందాం. 1) కరెంటు స్తంభాలను,విద్యుత్ వైర్లను,ట్రాన్స్ ఫార్మర్లను తాకకండి. 2) మ్యాన్ హోల్స్, డ్రైనేజీలను చూసుకుని నడవండి. 3) ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్లకండి. 4) వ్యవసాయ క్షేత్రాలు, ఆ పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్త. 5) పాత గోడలు, పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్త తీసుకోండి. 6) అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళకండి" అని సూచించారు రాములమ్మ.

## వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటన



హైదరాబాద్, : వరద ప్రాంతాల్లో త్వరలోనే కేంద్ర బృందాలు పర్యటిస్తాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వరదల్లో చనిపోయిన వారికి ప్రభుత్వం రూ.50లక్షల ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వరద నష్టంపై సరైన నివేదికలు పంపించాలన్నారు. కోతకు గురైన చెరువులను రాష్ట్ర ప్రభుత్వం వెంటమే పునరుద్ధరించాలన్నారు. పశువులకు అపార నష్టం వాటిల్లిందని... ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేశారు. కొట్టుకుపోయిన పంటకే కాకుండా.. నీటిలో నానిన పంటకు సైతం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే సాయం చేయాలన్నారు. ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇవ్వాలన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షాలు ఇద్దరు సీఎంలతో మాట్లాడాలన్నారు. నష్టం తీరును అంచనా వేసి కేంద్రం ఆదుకుంటోందని స్పష్టం చేశారు. వరద బాధితులకు బీజేపీ అండగా ఉంటోందన్నారు. బీజేపీ శ్రేణులు సాహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.

## రేప్ చేస్తే మరణశిక్ష..

### "అత్యాచార నిరోధక బిల్లు"కి బెంగాల్ అసెంబ్లీ ఆమోదం..



**న్యూఢిల్లీ,:** కోల్‌కతా అత్యాచార ఉదంతం దేశవ్యాప్తం ఆందోళనకు కారణమైంది. 31 ఏళ్ల ట్రైనీ పీజీ వైద్యురాలు ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారం, హత్య జరిగింది. ఈ ఘటన కారణంగా ఇప్పటికే వెస్ట్ బెంగాల్‌లో నిరసన, ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సర్కారుకు ఈ ఘటన మాయని మచ్చగా మారింది. ప్రభుత్వం, పోలీసుల వైఫల్యంపై కలకత్తా హైకోర్టు కూడా మండిపడి ఈ కేసుని సీబీఐకి అప్పగించింది. ఇదిలా ఉంటే, వరసగా ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న విమర్శల నుంచి తప్పించుకునేందుకు "అత్యాచార నిరోధక బిల్లు"ని మమతా సర్కార్ ఈ రోజు బెంగాల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. అపరాజిత స్త్రీ మరియు పిల్లల బిల్లు (పశ్చిమ బెంగాల్ క్రిమినల్ చట్టాలు మరియు సవరణ) బిల్లు, 2024కి ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇవ్వడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అత్యాచార దోషుల చర్యలు బాధితురాలి మరణానికి దారి తీస్తే మరణశిక్ష విధించేలా ఈ కొత్త బిల్లు రూపొందించబడింది. అయితే, ఈ బిల్లు క్రిమినల్ చట్టం కిందికి వస్తుంది, ఇది ఉమ్మడి జాబితాలో ఉంది కాబట్టి చట్టానికి రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి, ఈ చట్టంపై గవర్నర్‌తో త్వరగా సంతకం చేయించాలని బీజేపీ నేత, ప్రతిపక్ష నేత సువేందు అధికారిని కోరారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది, సువేందు అధికారి బిల్లుకు మద్దతు ఇచ్చిన తర్వాత తృణమూల్ చీఫ్ అన్నారు. బీజేపీ నేత సువేందు అధికారి మాట్లాడుతూ.. రేపిస్టులకు కఠినమైన శిక్షలకు తాను ఎప్పుడూ మద్దతు ఇస్తానని చెప్పారు. "ఈ (అత్యాచార నిరోధక) చట్టాన్ని తక్షణమే అమలు చేయాలనుకుంటున్నాము. ఇది మీ (రాష్ట్ర ప్రభుత్వం) బాధ్యత. మాకు ఫలితాలు కావాలి. ఇది ప్రభుత్వ బాధ్యత. మాకు ఎలాంటి విభజన వద్దు, మేము మీకు పూర్తిగా మద్దతు ఇస్తున్నాము ఆమె (మమత ) ఏది కావాలంటే అది చెప్పగలదు, అయితే ఈ బిల్లు వెంటనే అమలు చేయబడుతుందని మీరు హామీ ఇవ్వాలి, " అని సువేందు అధికారి కోరారు.

## మున్నేరు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం



హైదరాబాద్, : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాలలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరద నీరు వచ్చిన ఇండ్లను పరిశీలించి వారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధైర్యం చెప్పారు. పండ్రేగుపల్లి లో మున్నేరు కరకట్ట తెగి ఇండ్లలోకి నీరు వచ్చిన డబుల్ బెడ్ రూమ్ కాలనీని సందర్శించారు. పండ్రేగుపల్లి లో వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన వజీర్ పాషా రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం చెప్పారు. పండ్రేగుపల్లి లో కరకట్ట తెగి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. వరద ముంపు బాధితులకు తక్షణ సాయం కింద నిత్యవసర సరుకులను అందజేయాలని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రాథమికంగా పంట నష్టం అంచనాలు తయారుచేసి నివేదిక పంపాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు.ి

## సర్వేపల్లిలో సోమిరెడ్డి సెక్షన్లను అమలు చేస్తున్నారు



వైసీపీ సీనియర్ నేత వల్లూరు గోపాల్ రెడ్డి ఇంటిని పోలీసుల సహకారంతో తహసిల్దార్ తనిఖీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి. ఈ మేరకు నేడు పొదలకూరు పోలీస్ స్టేషన్ ముందు మాజీమంత్రి కాకాని ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి కాకాని మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీస్ స్టేషన్ లు టిడిపి కార్యాలయాలుగా మారిపోయాయని మండిపడ్డారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి సెక్షన్లను అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకులపై పోలీసుల అరాచకాలు ఎక్కువయ్యాయన్నారు. సెర్చ్ వారెంట్ జారీ చేసే అధికారం కలెక్టర్, ఆర్డీవో, జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లకు మాత్రమే ఉంటుందన్నారు. తహసీల్దార్ ఏ అధికారంతో సెర్చ్ వారెంట్ జారీ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు న్యాయబద్ధంగా పనిచేస్తే బాగుంటుందని.. సోమిరెడ్డి మెప్పుకోసం పనిచేస్తే భారీ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. తహసిల్దార్, సిఐ, ఎస్ఐ, విఆర్ఓ లపై ప్రైవేటు కేసులు వేస్తున్నామని.. అధికారులకు దమ్ముంటే సోమిరెడ్డి ఇళ్లల్లో సోదాలు చేయాలన్నారు.

# మార్పు మేలు చేస్తుందా




కొన్ని నిర్ణయాలంతే! అధికారపక్షం స్వాగతిస్తుంటుంది, ప్రతిపక్షాలు విమర్శిస్తుంటాయి. హర్యానా అసెంబ్లీ ఎన్నికల తేదీని అక్టోబర్ 1 నుంచి 5కు మారుస్తూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీసుకున్న నిర్ణయం విషయంలోనూ అదే జరిగింది. సెలవుల వల్ల ఓటింగ్ తగ్గకూడదనే భావనతో సరైన నిర్ణయం తీసుకున్నారంటూ అధికారంలో ఉన్న బీజేపీ, ఉనికి కోసం పోరాడుతున్న ప్రతిపక్షం 'ఇండియన్ నేషనల్ లోక్‌దళ్' హర్షం వ్యక్తం చేశాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ మాత్రం ఇదంతా ఓటమి భయంతో ప్రచారం గడువు పెంచుకొనేందుకు బీజేపీ ఆడిస్తున్న తేదీ మార్పు నాటకం అంటోంది. ఈ నెల 18 నుంచి అక్టోబర్ మొదటి వారంలోగా సాగే ఈ విడత అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానాతో పాటు జమ్మూ కశ్మీర్‌లోనూ పోలింగ్ జరగనుంది. ఒక్కో రాష్ట్రం ఒక్కోలా దృష్టిని ఆకర్షిస్తున్నా, హర్యానాలో అధికార బీజేపీకి ఎదురుగాలి వీస్తున్న నేపథ్యంలో తేదీ మార్పు కథ ఆసక్తి రేపుతోంది. వ్యవసాయ రంగంలో సంక్షోభం, రైతుల నిరసనలు – డిమాండ్లపై ప్రభుత్వ వ్యవహారశైలి, పారిశ్రామికీకరణలో హర్యానా వెనుకబాటు, అంతకంతకూ పెరుగుతున్న నిరుద్యోగం, మహిళా రెజ్లర్ల ఆందోళన, వివాదాస్పద అగ్నిపథ్ పథకం లాంటి అనేక అంశాలు హర్యానాలో బీజేపీకి ఎదురుగాలి వీచేలా చేస్తున్నాయి. వర్గపోరుతో సతమతమవుతున్నప్పటికీ కాంగ్రెస్ కొంత ముందంజలో ఉందని కథనం. ఈ పరిస్థితుల్లో పోలింగ్ తేదీ మార్పు ప్రశ్నలు లేవనెత్తింది. అసోజ్ అమావాస్య పుణ్యతిథి ఉన్నందున ఓటింగ్ తేదీని మార్చాలని ఆలిండియా బిష్ణోయ్ మహాసభ అభ్యర్థనలు చేసిందనీ, వాటిని దృష్టిలో ఉంచుకొనే ఈ మార్పు చేపట్టామనీ ఎన్నికల సంఘం చెబుతోంది. కేంద్రంలోని అధికార బీజేపీ చెప్పినట్టు ఎన్నికల సంఘం నడుచుకుంటోందనీ, హర్యానాలో విజయంపై అనుమానాలు ఉన్నందున పోలింగ్‌కు మరింత గడువు కోసమే బీజేపీ ఈ తేదీ మార్పు చేయించిందనీ ప్రతిపక్షాల ఆరోపణ. సహజంగానే కౌంటింగ్ తేదీ మారింది. ఇప్పుడు హర్యానాతో పాటు జమ్మూ – కశ్మీర్ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు అక్టోబర్ 4న కాక 8న జరగనుంది. నిజానికి, సాంస్కృతిక, ధార్మిక ఉత్సవాలకు అడ్డు రాకుండా పోలింగ్ తేదీలను మార్చడమనేది కొత్తేమీ కాదు. ఎన్నికల సంఘం గతంలోనూ ఆ పని చేసింది. గురు రవిదాస్ జయంతికి భక్తులు వారణాసికి వెళతారనే కారణంతో 2022లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్ని వారం పాటు వాయిదా వేశారు. అదే ఏడాది మణిపుర్‌లో సైతం క్రైస్తవుల ఆదివారం ప్రార్థనల రీత్యా ఎన్నికల తేదీని మార్చారు. ఇక, నిరుడు 2023లో దేవుథని ఏకాదశి రోజున రాష్ట్రంలో సామూహిక వివాహాలు జరుగుతాయి గనక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను ఆ రోజు నుంచి మార్చారు. ఇటీవలే కాదు... పుష్కరకాలం క్రితం 2012లోనూ బారావఫాత్ (మిలాద్ ఉన్ నబీ) కారణంగా ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల తేదీని మార్చారన్నది గమనార్హం. తాజాగా హర్యానాలో తేదీ మార్పునకు మరో కారణమూ ఉందని అధికార వర్గాలంటున్నాయి. ముందుగా ప్రకటించిన పోలింగ్ తేదీ ప్రకారమైతే... సెప్టెంబర్ 30వ తేదీ ఒక్క రోజు గనక సెలవు పెడితే, ఆ రాష్ట్రంలో వరుసగా ఆరు రోజులు సెలవులు వచ్చే పరిస్థితి. దానివల్ల పలువురు సెలవు పెట్టి, ఓటింగ్‌కు దూరంగా ఊళ్ళకు వెళ్ళే ప్రమాదం ఉంది. కొత్త పోలింగ్ తేదీతో ఆ అలసత్వాన్ని తప్పించి, ఓటింగ్ శాతాన్ని పెంచవచ్చనేది అధికారుల కథనం. మరీ ఇన్ని తెలిసిన ఎన్నికల సంఘం ముందుగానే ఈ అంశాలన్నీ ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదన్నది ప్రశ్న. ఎన్నికల తేదీలను ఖరారు చేస్తున్నప్పుడే ఇలాంటివన్నీ దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేయాల్సిన బాధ్యత దానికి ఉంది. హర్యానాలో ఆ పని ఎందుకు చేయలేకపోయిందో ఈసీ జవాబు చెప్పాలి. అసలు రాజ్యాంగబద్ధ సంస్థ అయినప్పటికీ ఎన్నికల సంఘాన్ని తమ చేతిలో సాధనంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు వాడుకుంటున్నాయన్న విమర్శ చాలా కాలంగా ఉన్నదే. ఆ ఆరోపణలు అంతకంతకూ పెరుగుతుండడమే విషాదం. పైగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం వ్యవహారశైలి పైన, ఈవీఎంల పని తీరు పైన తీవ్రమైన ఆరోపణలు రావడం తెలిసిందే. ఇప్పటికీ వాటికి సంతృప్తికరమైన సమాధానం ఇవ్వని ఈసీ ఇప్పుడిలా వ్యవహరించడం లేనిపోని అనుమానాల్ని మరింత పెంచుతోంది. వ్యవస్థలు పారదర్శకంగా లేవని తేటతెల్లమవుతున్న పరిస్థితి ఆందోళన రేపుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో నరం లేని నాలుకతో మాట్లాడే పార్టీల పాపం కూడా లేకపోలేదు. ప్రస్తుతం హర్యానా విషయంలో చెరొకవైపు నిలబడ్డ బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ... రెండేళ్ళ క్రితం 'ఆమ్ ఆద్మీ పార్టీ' (ఆప్) నుంచి గట్టిపోటీ ఉన్న పంజాబ్ ఎన్నికల వేళ మాత్రం ఒకే తాటి మీద నిలవడం విచిత్రం. అప్పట్లో గురు రవిదాస్ జయంతి గనక పోలింగ్ తేదీని మార్చాలంటూ రెండు పార్టీలూ కోరాయి. ఎన్నికల సంఘం ఆ కోరికను మన్నించింది. కానీ, పోలింగ్‌ను వాయిదా వేయించినంత మాత్రాన ఫలితం మారలేదు. ఆ పార్టీలకేమీ కలసి రాలేదు. ఆప్ ప్రభంజనంలో అవి కొట్టుకుపోయాయి. ఎన్నికల బరిలో పరిస్థితులు పోటాపోటీగా ఉన్న సందర్భంలో నాలుగు రోజులు అదనంగా ప్రచారానికి లభించడం కీలకమే. కానీ, ఎవరిని గద్దె దింపాలి, ఎవరిని పీఠమెక్కించాలన్న అంశంపై ప్రజలు ముందే ఓ స్పష్టమైన నిర్ణయానికి వచ్చి ఉంటారు. ఒకవేళ ఉద్దేశపూర్వకంగా పోలింగ్ తేదీని నాలుగైదు రోజులు అటో ఇటో మార్చినా ఫలితం ఉంటుందనుకోవడం పిచ్చి భ్రమ. అప్పుడు పంజాబ్‌కైనా, ఇప్పుడు హర్యానాకైనా అదే వర్తిస్తుంది. ఈ తర్కాన్ని మార్చిపోయి దింపుడు కళ్ళం ఆశతో ఉంటే ఉపయోగం లేదని గుర్తించాలి. కారణమేమైనప్పటికీ తేదీ మార్పు వల్ల ఓటింగ్ శాతమంటూ పెరిగితే ప్రజాస్వామ్యానికి మంచిదే. కానీ, అది ఏ పార్టీకి ఉపకరిస్తుందన్నదే బేతాళప్రశ్న.

# ఇజ్రాయెల్‌తో యుద్ధం... లెబనాన్ తరమా

## ఆర్థిక సంక్షోభం, సమస్యల సుడిగుండంలో విలవిల 2006లో ఇజ్రాయెల్‌తో యుద్ధంలో అపార నష్టం



నాలుగైదు రోజుల నాటి ముచ్చట. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్లు ఇటీవల ఇజ్రాయెల్‌పై భారీ దాడికి సిద్ధపడ్డారు. కానీ దీన్ని ఇజ్రాయెల్ ముందే పసిగట్టింది. వాళ్లు కాలూచేయీ కూడదీసుకోకముందే వందలాది యుద్ధ విమానాలతో విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై మెరుపుదాడి చేసింది. అనంతర అందుకు ప్రతిగా హెజ్బొల్లా కూడా వందలాది క్షిపణులతో విరుచుకుపడ్డా ఆ దాడులను సమర్థంగా కాచుకుంది. ఈ ఉదంతం పశ్చిమాసియాలో ఇప్పటికే చెలరేగుతున్న యుద్ధ జ్వాలలను మరింతగా ఎగదోసింది. ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి లెబనాన్ సిద్ధపడుతోందంటూ జోరుగా వార్తలొస్తున్నాయి. కానీ ఇజ్రాయెల్ వంటి అజేయ సైనిక శక్తిని ఓడించే సత్తా లెబనాన్‌కు ఉందా? దేశ ఆర్థిక పరిస్థితి అందుకు సహకరిస్తుందా...?! లెబనాన్ చాన్నాళ్లుగా పెను రాజకీయ, ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటోంది. అప్పుల కుప్ప కొండంత పెరిగిపోయింది. దేశంలో సరైన విద్యుత్ సరఫరా వ్యవస్థకే దిక్కు లేదు. బ్యాంకింగ్ వ్యవస్థ సరేసరి. పేదరికం విజృంభిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌పై యుద్ధానికి దిగి నెగ్గుకు రావడం లెబనాన్ సాధ్యపడే పని కాదంటున్నారు. 18 ఏళ్ల క్రితం ఇరు దేశాలు నెల పాటు భీకరంగా తలపడ్డాయి. చివరికది అర్ధంతరంగా ముగిసినా లెబనాన్‌కు తీరని నష్టాలే మిగిల్చింది.

### దశాబ్దాల అవినీతి, రాజకీయ అస్థిరత

లెబనాన్‌లో చాన్నాళ్లుగా రాజకీయ అస్థిరత నెలకొంది. అవినీతి పెచ్చరిల్లింది. అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఆధునీకరణకు నోచుకోక బ్యాంకింగ్ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. విద్యుత్ రంగం పూర్తిగా ప్రైవేట్ డీజిల్ జనరేటర్ ఆపరేటర్లు, చమురు సంస్థల చేతుల్లో చిక్కుకుపోయింది. ప్రభుత్వ సంస్థలు కూడా అంతర్జాతీయ రుణదాతల దయాదాక్షిణ్యాలపై నెట్టుకొస్తున్న పరిస్థితి! ఆర్థిక సాయానికీ, ఆహారానికీ విదేశాల మీదే ఆధారపడుతోంది. కోవిడ్ సంక్షోభం దెబ్బకు 2020 నుంచి లెబనాన్ పరిస్థితి పెనంనుంచి పొయ్యిలోకి చందంగా మారింది. బీరూట్ నౌకాశ్రయంలో రసాయన నిల్వల భారీ పేలుడు దెబ్బకు వాణిజ్య రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అంతో ఇంతో ఆదుకుంటున్న పర్యాటక రంగమూ ఇజ్రాయెల్ దాడులతో నేల చూపులు చూస్తోంది.

### నిల్వలు 3 నెలలకు మించవ్!

2022లో ఇజ్రాయెల్ దాడుల్లో ధాన్యాగారాలు చాలావరకు ధ్వంసం కావడంతో లెబనాన్ ఆహార నిల్వ సామర్థ్యం దారుణంగా పడిపోయింది. దాంతో విదేశీ దిగుమతులపైనే ఆధారపడుతూ నెట్టుకొస్తోంది. "ఆహార, చమురు నిల్వలు దాదాపు నిండుకున్నాయి. రెండు మూడు నెలలకు మించి లేవు. అవీ అయిపోతే పరిస్థితి తలచుకుంటేనే భయంగా ఉంది" అని అంతర్జాతీయ సహాయ సంస్థ మెర్సీ కార్ప్స్ ఆందోళన వ్యక్తం చేసింది. రన్‌వేల పాక్షిక పునరుద్ధరణ తర్వాత ఎయిర్‌పోర్ట్ కాస్త అందుబాటులో వచ్చింది.

### శరణార్థుల బెడద

లెబనాన్‌కు ఉన్న ఏకైక విమానాశ్రయాన్ని 2006లో ఇజ్రాయెల్ పూర్తిగా ధ్వంసం చేసింది. దాంతో సరుకు వాయు రవాణాను పూర్తిగా బ్రేకులు పడ్డాయి. నాటి దాడుల్లో మౌలిక వసతులన్నీ ధ్వంసమై లెబనాన్‌కు ఏకంగా రూ.26 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని ప్రపంచబ్యాంక్ అంచనా వేసింది! ఇజ్రాయెల్ గనక ఇప్పుడు మళ్లీ పూర్తిస్థాయి దాడికి దిగితే లెబనాన్‌ఇంకెంతటి నష్టం చవిచూడాల్సి ఉంటుం దో అనూహ్యమే. పైగా 2006 యుద్ధమప్పుడు శరణార్థుల బాధ లేదు. సిరియాలో అంతర్యుద్ధం దెబ్బకు ఇటీవల కోటి మందికి పైగా లెబనాన్‌కు పోటెత్తారు. ఈ శరణార్థులకు అందుతున్న అంతర్జాతీయ సాయం కూడా ఆగి ఆర్థిక భారం మరీ పెరిగింది.

### ఐరాస పెదవి విరుపు

డ్రోన్ల వాడకంతో ఇప్పుడు ఆధునిక యుద్ధరీతులు సమూలంగా మారిన నేపథ్యంలో ఈసారి ఇజ్రాయెల్‌తో యుద్ధమంటూ వస్తే మరింత భీకరంగా ఉండొచ్చు. అందుకు కావాల్సిన సన్నద్ధత లెబనాన్‌కు ఏమాత్రమూ లేదని ఐరాస, లెబనాన్ సంయుక్త ముసాయిదా పత్రమే పరోక్షంగా తేల్చేయడం విశేషం. అదేం చెప్పిందంటే...

గాయపడే సైనికులు, పౌరుల కోసం ఆస్పత్రుల్లో ఔషధాలు, అత్యవసర చికిత్స, సదుపాయాలను భారీగా సమకూర్చుకోవాలి. 2006లో మాదిరి చిన్నపాటి యుద్ధమైనా కనీసం 2.5 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వారికి కనీస సదుపాయాల కల్పనకు నెలకు కనీసం రూ.420 కోట్లు కావాలి. అదే పూర్తిస్థాయి భీకర యుద్ధమైతే కోటి మందికి పైగా శాశ్వతంగా నిర్వాసితులైపోతారు. అప్పుడు వారి బాగోగులకు ఎంత లేదన్నా నెలకు రూ.838 కోట్లు కావాలి. కొన్ని నెలలుగా ఇజ్రాయెల్–హెజ్‌బొల్లా పరస్పర దాడుల దెబ్బకు సరిహద్దు ప్రాంతాల్లోని లక్ష మంది ఇప్పటికే వేరే చోట్లకు తరలారు. వారి బాగోగులకు నెలకు రూ.209 కోట్ల కోసమే లెబనాన్ నానా ఆపసోపాలు పడుతోంది. తలకు మించిన నానారకాల సమస్యలతో లెబనాన్ ఇప్పటికే తీవ్రంగా సతమతమవుతోంది. ఇంట గెలవలేని ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌తో యుద్ధానికి దిగి నెలా నెగ్గుకురాగలదు? చైనా, రష్యా, ఇరాన్ నుంచి సమీకరించిన ఆయుధ సంపత్తి భారీగానే ఉన్నా ఇజ్రాయెల్ దాడులను హెజ్బొల్లా మిలిటెంట్లు తట్టుకుని నిలవడం దుస్సాధ్యమే"

# కెనడాలో భారతీయ విద్యార్థులకు ఆర్థిక కష్టాలు!

### క్యాంపస్ బయట పనిచేసే సమయం కుదింపు

### ఇకపై ఒక వారంలో 24 గంటలపాటే పనిచేసే అవకాశం

### ఒట్టావా: కెనడాలో విద్యనభ్యసిస్తూ పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసే భారతీయ విద్యార్థులను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టనున్నాయి.




ఇకపై ఒక వారమంతా కలిపి 24 గంటలపాటు మాత్రమే కాలేజీక్యాంపస్ బయట పనిచేసే అవకాశం కల్పిస్తామని కెనడా ప్రభుత్వం ప్రకటించడమే ఇందుకు కారణం. కోవిడ్ సంక్షోభకాలంలో చిరు ఉద్యోగాల్లో తీవ్రమైన కొరత నెలకొనడంతో ఉద్యోగసంక్షోభాన్ని నివారించేందుకు కెనడా ప్రభుత్వం విద్యార్థులపై ఉన్న 'వారానికి 20 గంటల పని'పరిమితిని ఎత్తేసింది. దాంతో అక్కడి భారతీయ విద్యార్థులు ఎక్కువ గంటలపాటు పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసేవారు. దీంతో విద్యార్థుల అద్దె, సరుకులు, ఇతరత్రా ఖర్చుల భారం కాస్తంత తగ్గింది. వారానికి 20గంటల పని పరిమితికి ఇచ్చిన సడలింపు ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే ముగిసింది. ఈ పరిమితికి మరో నాలుగు గంటలు జత చేసి 'వారానికి 24 గంటల నిబంధన'ను తీసుకొస్తున్నారు. ఇది ఈ వారం నుంచి అమల్లోకి రానుంది. దీంతో కెనడాలోని భారతీయ విద్యార్థులను ఆర్థిక కష్టాలు మళ్లీ చుట్టుముట్టనున్నాయి. 2022 ఏడాదిలో కెనడాకు 5.5 లక్షల మంది అంతర్జాతీయ విద్యార్థులు రాగా అందులో 2.26 లక్షల మంది భారతీయులేకావడం గమనార్హం. విద్యార్థి వీసాల మీద ప్రస్తుతం కెనడాలో 3.2 లక్షల మంది భారతీయులు విద్యనభ్యసిస్తున్నారు. వీరంతా తాత్కాలిక ఉద్యోగులు(గిగ్ వర్కర్లు)గా పనిచేస్తూ కెనడా ఆర్థికవ్యవస్థ బలోపేతానికి తమ వంతు కృషిచేస్తున్నారు. ఆఫ్–క్యాంపస్ ఉద్యోగాలతో అక్కడి విదేశీ విద్యార్థుల చేతికొచ్చే చిన్న మొత్తాలు.. విద్యార్థుల నెలవారీ కనీస అవసరాలు తీర్చేవి. పనివేళల నిబంధనల ప్రకారం ఒకేసారి డ్యూటీలో గరిష్ఠంగా 8 గంటలే పనిచేయొచ్చు. ఈ లెక్కన కొత్త నిబంధన ప్రకారం భారతీయ విద్యార్థులకు వారంలో కేవలం మూడ్రోజులే పని దొరికే అవకాశం ఉంది. భారతీయ విద్యార్థులకు ఈ ఏడాది మే నెల నుంచి కొత్త నిబంధనల ప్రకారం గంటకు 17.36 కెనడియన్ డాలర్ల కనీస వేతనం చెల్లిస్తున్నారు. గత ఏడాది ఈ వేతనం 16.65 కెనడియన్ డాలర్లుగా ఉండేది. దీంతో టొరంటో వంటి ఖరీదైన నగరాల్లో చదువుకుంటూ అక్కడే ఉండే మన విద్యార్థులకు ఆర్థిక ఇక్కట్లు పెరిగే ప్రమాదముంది. "ఇంత తక్కువ గంటల పనితో చేతికొచ్చేదెంత? నెలవారీ సామగ్రి కొనడం కూడా కష్టమే"అని భారతీయ విద్యార్థి నీవా ఫతర్‌ఫేకర్ ఆందోళన వ్యక్తంచేశారు. "యార్క్ యూనివర్సిటీలో పబ్లిక్ రిలేషన్స్‌లో సర్టిఫికేట్ కోర్సు చేస్తున్నా. ఇప్పుడున్న ఖర్చులతో విడిగా అద్దెకుండటం చాలా కష్టం. అందుకే స్నేహితుల గదిలోకి మారా. అక్కడే సెనెకా కాలేజీలో బ్రాండ్ మేనేజ్‌మెంట్ చదువుకుంటా'అని నీవా చెప్పారు. "కనీస ఆదాయం ఉంటేనే విద్యార్థులు చదువుకోగలరు. ఎలాంటి వ్యవస్థలోనైనా సమానత్వం పాటించాలి"అని బార్బరా షెలిఫర్ స్మారక క్లినిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, లాయర్ అయిన దీపా మాటో చెప్పారు.

## వరద ముంపు ప్రాంతాలలో పర్యటించాలి..
# ప్రధానికి సీఎం రేవంత్ లేఖ



**హైదరాబాద్, :** భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని సీఎం హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరోవైపు తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాలలో పర్యటించాలని కోరుతూ ప్రధాని మోడీకి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో ప్రధానిని కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన పేర్కొన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని సూచించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బయలుదేరారు. కోదాడలో ముంపు ప్రాంతాలను సీఎం పరిశీలించనున్నారు. సూర్యాపేట సమీపంలోని టీఎన్ఆర్ గార్డెన్స్‌లో జిల్లాలో వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం వెళ్లనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.

## తెలంగాణకు తప్పిన భారీ వాన గండం.. కానీ



**హైదరాబాద్, :** తెలంగాణకు భారీ వాన గండం తప్పినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో క్రమంగా వాయుగుండం బలహీన పడుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. తూర్పు విదర్భ - రామగుండం దగ్గర వాయుగుండం కేంద్రీకృతమైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో పూర్తిగా వాయుగుండం బలహీన పడనున్నట్లు, ఈ నేపథ్యంలో తెలంగాణలో నేడు పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపటి నుంచి రాబోయే ఐదు రోజుల తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు వర్షాలు కురుస్తాయని, హైదరాబాద్‌లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఎంత మంది ఉన్నా అందరికీ
# నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తాం



**హైదరాబాద్, :** ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. మున్నెరు వాగు ఉదృతంగా ప్రవహించటంతో ప్రకాష్ నగర్ లో పెద్ద ఎత్తున వరద వచ్చిందన్నారు. దీంతో రక్షణ చర్యలు చేపట్టాడానికి అటంకం ఏర్పడిందని, వాతావరణం అనుకూలించక రక్షణ చర్యలు లేట్ అవ్వటంతో బాధితులు అసహనం వ్యక్తం చేశారని అన్నారు. వాతావరణం అనుకూలించక తెలంగాణ హెలిప్యాడ్ రావటానికి ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన తెలిపారు. ఆంధ్ర హెలిప్యాడ్‌లో ఫ్యూయిల్ నింపుకొని వచ్చే వరకు ఆలస్యం అయిందని తెలిపారు. మున్నెరు బ్రిడ్జి వద్ద చిక్కుకున్న పది మంది సురక్షితంగా బయటపడ్డారు. డ్రోన్‌ల ద్వారా కావాల్సిన సామాగ్రిని బాధితులకు పంపించాం. ఖమ్మంలో పది ప్రాంతాల వరకు నీట మునిగాయి. ఎవ్వరికి ప్రాణ నష్టం జరగకుండా చూశాం.పాలేరు లోని వరద దాటికి ఒకరు మృతి చెందారు. ఇళ్ళు అన్ని రహదారులు అన్ని బురద మయం అయి తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కుంటున్నారు.సహయక చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న మునిసిపల్ సిబ్బంది ని అందరిని పిలిపించి మరమ్మతులు చేపిస్తామన్నారు. విద్యుత్ పునరద్దిస్తామని, ఎంత మంది ఉన్నా అందరికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.. సాయంత్రం ముఖ్యమంత్రి ప్రోగ్రాం లోపే అందరికి సహయం అందిస్తామని, అని ప్రాంతాల్లో ప్రజలు కుదటపడే వరకు అన్ని స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఎంత ఖర్చు అయిన సహయ సహకారలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వరద ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రభుత్వ దృష్టి కి తీసుకొచ్చిన మీడియా కు ప్రభుత్వం పరంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులతో సంప్రదించి కొన్ని ప్రాంతాలు సీఎం పర్యటించనున్నారు. ప్రస్తుత పరిష్కర దిశ ఆలోచనలు చేస్తున్నం.బాధితులకు ఎలాంటి ఉపశమనం ఇవ్వాలో ముఖ్యమంత్రి పర్యటన అనంతరం తెలుపుతాం..జిల్లాలో అన్ని శాఖలను ఖమ్మం పిలుపిస్తున్నాం.ఆరోగ్య సమస్యలు రాకుండా హెల్త్ క్యాంపులు పెట్టిస్తాంఖమ్మం లో ఎన్ని ఇళ్ళు మునిగాయి ఎంటి అనేది సమాచారం తీసుకొని బాధితులకు సహయ సహకారాలు అందిస్తాం ముందుగా శానిటేజ్ వర్క్ చేపించి తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి అయిన తరువాత నష్టం పరిహారం చెప్తాం అని తెలియజేశారు.

## విజయవాడకి అమావాస్య గండం.. ఏం జరగబోతుంది..?




**అమరావతి,:** విజయవాడకి అమావాస్య గండం పొంచి ఉంది. ఈ అమావాస్య కారణంగా సముద్రం పోటు మీద ఉన్నది. పోటు మీదుంటే వరదని తనలోకి సముద్ర ఇముడ్చుకోదు.. వరద జలాలు సముద్రంలో కలవకుంటే ముంపు మరింత పెరిగే అవకాశం ఉందనే భయం మొదలైంది. కాగా, ఎగువ నుంచి భారీగ వరద.. దిగువన సముద్ర పోటుతో ఏం జరుగుతుందోనని బెజవాడ ప్రజలు భీతిల్లుతున్నారు. ఈరోజు రాత్రి 12 గంటల తర్వాత.. అమావాస్య గడియలు ముగిశాకే సాధారణ స్థితికి సముద్రం రానుంది.ఎగువ నుంచి వచ్చే వరద తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. అంచనా ప్రకారం వరద తగ్గుముఖం పట్టకుంటే నిజయవాడలో పరిస్థితి ఆందోళనకరంగా మారే సూచనలు ఉన్నాయి. మరో వైపు బుడమేరు వాగు ఉధృతి కొనసాగుతుంది. అయితే, ప్రకాశం బ్యారేజీకి అంతకంతు వరద ప్రవాహం పెరగడంతో.. 11.3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఈరోజు సాయంత్రానికి 12 లక్షల క్యూసెక్కులకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీలోని అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. ఇక, కృష్ణమ్మ పోటెత్తడంతో లంక గ్రామాలకు వరద నీరు భారీగా చేరుతుంది. అక్కడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, కృష్ణలంక ప్రాంతంలో కూడా వరద సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కోతకు గురి అవుతున్న కృష్ణ కరకట్టను పటిష్ట పరిచేందుకు స్థానికులు ప్రయత్నం చేస్తున్నారు. ఇసుక బస్తాలతో కరకట్టకు యువకులు మేరకపోస్తున్నారు. మరోవైపు రివర్ ప్రొటెక్టివ్ వాల్ సమీపంలోకి వేల సంఖ్యలో గేదెలు చేరుకుంటున్నాయి. సమీపంలోనీ వరద ప్రభావిత ప్రాంతం నుంచి గేదెలను తీసుకు వచ్చి పునరావాసం ఏర్పాట్లు చేస్తున్నారు.

## భారీ ప్రణాళికలతో ముందుకొచ్చిన గూగుల్‌కొన్నేళ్లలో భారీ మార్పులుంటాయన్న ప్రభుత్వం ఉపాధి అవకాశాలు పెంచేందుకు అడుగులు

# కృత్రిమ మేధ కేరాఫ్ చెన్నై




చెన్నై: గూగుల్ పేరు తెలియనివారంటూ ఉండరు. ఐటీలో ఆ సంస్థ తెచ్చిన ఆవిష్కరణలు అన్నీఇన్నీ కావు. స్వయానా తమిళనాడువాసి సుందర్ పిచాయ్ ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీకి సీఈవో. ఇప్పుడు అదే సంస్థ కృత్రిమమేధ (ఏఐ)తో ఆకట్టుకుంటోంది. ప్రపంచమంతా తనవైపు చూసేలా చేస్తోంది. రాష్ట్ర యువతను 'ఏఐ' దిశగా నడిపించేందుకు ప్రత్యేక లక్ష్యాలతో వస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, ఇతర రాష్ట్ర యంత్రాంగం.. గూగుల్ సంస్థతో అత్యంత కీలక ఒప్పందాన్ని శనివారం కుదుర్చుకున్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఈ రంగంలో దూసుకెళ్లేలా చేసేందుకు ప్రభుత్వంతో కలిసి కీలక లక్ష్యాల్ని నిర్ణయించారు. మరికొన్నేళ్లలో గూగుల్ ప్రత్యేక బృందాలు చెన్నైకి వచ్చి ఇక్కడ ప్రత్యేక కేంద్రాల్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు చేయనున్నారు. రానున్న రోజుల్లో చెన్నై నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఏఐపై శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

### 20 లక్షల మంది యువత లక్ష్యంగా..

నాన్ ముదల్వన్ పథకం కింద 20లక్షల మంది యువతకు కృత్రిమమేధ సాంకేతికతపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చేందుకు పరిశ్రమల శాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా పలురకాల 'ఏఐ' నేపథ్యంగా పనిచేసే గూగుల్‌తో కలిసి పనిచేసేలా ప్రణాళికలు చేశారు. భవిష్యత్తులో యువతను ఈ రంగంలో ముందుంచేందుకు పెద్దఎత్తునే పథకరచన చేసినట్లుగా వెల్లడిస్తున్నారు. ఏఐలో వీరు కీలక భూమిక పోషించేలా పావులు కదుపుతున్నారు. ప్రత్యేకించి స్టార్టప్‌లు, రవాణా, ఆరోగ్య.. తదితర రంగాల్లో ఈ మార్పును చూపించనున్నారు. ఏఐ నిపుణులుగా యువతను మార్చాలని సిద్ధమవుతున్నారు. ఏఐ సాంకేతికతలో ఆవిష్కరణలతో పాటు స్వతహాగా యువకులు ఈ రంగంలో ఉపాధి పొందే పరిజ్ఞానాన్ని ఇప్పించేలా గూగుల్ ప్రణాళికలు చేస్తోంది.

### స్టార్టప్‌లకు అనుకూలంగా..

ఇప్పటికే తమిళనాడుకు చాలా అంకుర సంస్థలు (స్టార్టప్)లు వచ్చాయి. ఇకపై ఏఐ నేపథ్యంలో పనిచేసే స్టార్టప్‌లు తేవాలనేది ముఖ్య లక్ష్యంగా ఉంది. ఇందుకు అవసరమైన అనువైన వాతావరణాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను గూగుల్ తీసుకుంటోంది. ఇందులోభాగంగా ఈ రంగంలోని గూగుల్ నిపుణులతో పాటు పారిశ్రామిక దిగ్గజాలను భాగస్తులను చేసేలా ప్రభుత్వం దగ్గర ప్రణాళికలున్నాయి.

### సమస్యలపై సరికొత్త ఆవిష్కరణలు

స్థానిక సమస్యల పరిష్కారానికి 'ఏఐ' ఎలా ఉపయోగపడుతుందనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అజెండాల్లో ఒకటి. ఈ కోణంలో ప్రత్యేక శిక్షణలు ఇవ్వడంతోపాటు యువతకు ప్రత్యేక పోటీలు నిర్వహించేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా కృత్రిమమేధ ఆవిష్కరణలను పెంచడం, క్లిష్ట సమస్యలకు పరిష్కారాల్ని ఇప్పించడం లక్ష్యాల్లో భాగంగా ఉంది. వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడుల ద్వారా అర్హులైన స్టార్టప్‌లకు క్లౌడ్ క్రెడిట్, సాంకేతిక శిక్షణ, వ్యాపార వాణిజ్య సహకారం, వాటి పురోగతికి బాటలు వేయడంలాంటి కార్యక్రమాల్లో గూగుల్ ప్రత్యేకంగా పాలుపంచుకోనుంది.

### చిన్న పరిశ్రమలకు చేయూత

చిన్న, మధ్య తరహా పరిశ్రమలను సైతం ఏఐ రంగంలోకి తీసుకొస్తున్నారు. గూగుల్‌తో పాటు గూగుల్ క్లౌడ్ విభాగం సైతం శిక్షణలకు ముందుకొస్తోంది. వీటి సామర్థ్యాల్ని పెంపొందించంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వీరిని సహకరించడం ద్వారా గూగుల్ క్లౌడ్ సాంకేతికత ద్వారా వాటికి సాయం అందించనున్నారు.

### నగరంలో ప్రయోగశాల

తమిళనాడులో 'ఏఐ' ల్యాబొరేటరీని తీర్చిదిద్దడంతో పాటు ఏఐ సాంకేతికతపై పెద్దఎత్తున శిక్షణలు ఇచ్చేందుకు ఏఐ ల్యాబ్‌ను తీసుకురావాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. చెన్నై నగరంలో దీన్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి పేపల్ సంస్థ నుంచి కృత్రిమమేధ, యాంత్రిక విద్య మిళితంగా చెన్నైలో అభివృద్ధి కేంద్రాల్ని విస్తరించేందుకు అడుగులు పడ్డాయి. ఈ కేంద్రం ద్వారా నేరుగా 2500మందికి ఉద్యోగాలు రానున్నాయి. మదురైలో మెటీరియల్స్, ఇన్ఫినిక్స్ సంస్థల ద్వారా ఏఐ సాంకేతికత అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు రంగం సిద్ధమైంది.

### గ్రామీణులకూ అవకాశం

### టి.ఆర్.బి.రాజా, పరిశ్రమలశాఖ మంత్రి


చిన్న మధ్యతరహా పరిశ్రమలను సైతం ఏఐ సాంకేతికతకు అనుసంధానం చేసేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి అవకాశాలు, వాణిజ్య ఫలాలు పొందవచ్చని మేం ఆశిస్తున్నాం. త్వరలో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకి రాష్ట్రం చేరువ కాబోతోంది.

# గాజాలో ఆరుగురు బందీల మరణాలను ఇజ్రాయెల్ ధ్రువీకరించింది



గాజా: అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్న ఆరుగురు బందీల మతదేహాలను దక్షిణ గాజాలోని రాఫా ప్రాంతంలోని ఒక సొరంగంలో కనుగొన్నట్టు ఇజ్రాయెల్ మిలటరీ ఆదివారం తెలిపింది. బాధితులందరి పేర్లను వెల్లడించారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకారం, హెర్ష్ గోల్డ్ బెర్గ్-పోలిన్, వయసు 23, ఈడెన్ యెరుషాల్మి, 24, ఓరి డానినో, 25, అలెక్స్ లుబ్నోవ్, 32, కార్మెల్ గాట్, 40, అల్మోగ్ సారూసి, 25 సైన్యం వారిని కనుగొనటానికి కొంచం ముందు హమాస్ చేత చంపబడ్డారు.అలెక్స్ లుబ్నోవ్ (రష్యన్ మీడియాలో అలెగ్జాండర్ లోబనోవ్) ద్వంద్వ రష్యన్-ఇజ్రాయెల్ పౌరుడు. బందీల బంధువుల ఫోరమ్ ప్రకారం, బంధీల బంధువులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ, అతను అష్కెలోన్‌లో నివసించాడు, వివాహం చేసుకున్నాడు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతను బార్ మేనేజర్గా పనిచేస్తున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్ నుంచి కిడ్నాప్ చేశారు. ఈ మృత దేహాల రికవరీ వార్తలు హొస్టేజ్ ఫ్యామిలీస్ ఫోరం నుంచి 'భారీ ప్రదర్శన' కోసం పిలుపునిచ్చాయి. హమాస్తో చర్చించి బంధీలను విడుదల చేయటంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం విఫలమైందని ఈ ఫోరం విమర్శించింది. ఇది చాలా నెలలు చర్చలలో ఉంది. ఇది 'దేశాన్ని పూర్తిగా నిలిపివేసి, బందీలను విడుదల చేసే ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని' డిమాండ్ చేసింది.పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ పది నెలల క్రితం దక్షిణ ఇజ్రాయెల్లోకి ఆశ్చర్యకరమైన చొరబాటును నిర్వహించినప్పుడు గాజాలో ఇజ్రాయెల్, హమాస్ల మధ్య శత్రుత్వాలు పెరిగిపోయాయి. దాదాపు 1,100 మంది మరణించారు. 200 మందికి పైగా హమాస్కు బందీలు అయ్యారు. కొందరు ఖైదీల మార్పిడి ద్వారా విడుదల చేయబడ్డారు లేదా ఇజ్రాయెల్ సైన్యంచే రక్షించబడ్డారు. ఇజ్రాయెల్ భారీ సైనిక ప్రతిస్పందనలో దాదాపు 40,700 మంది ప్రాణాలు కోల్పోగా, 94,060 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు.ఒక సంధిని చేయడానికి, ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయడానికి ఖతార్, అమెరికా, ఈజిప్ట్ నుంచి మధ్యవర్తిత్వంతో చర్చలు నెలల తరబడి జరిగాయి. గత నెలలో, బంధీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందం కోసం పునరుద్ధరించిన అమెరికా ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. దీనికి కారణం నెతన్యాహు చర్చలను దెబ్బతీయటమేనని హమాస్ ప్రకటించింది. నేతన్యాహుకు మద్దతు ఇచ్చినందుకు హమాస్ అమెరికాను నిందించింది. గాజాలో యుద్ధాన్ని ముగించాలన్న హమాస్ డిమాండ్ను ఒప్పందానికి ఒక షరతుగా అంగీకరించలేమని ఇజ్రాయెల్ పేర్కొంది. గత వారం, గాజా కాల్పుల విరమణపై మరో రౌండ్ చర్చల కోసం అమెరికా, ఇజ్రాయెల్ ప్రతినిధులకు ఈజిప్ట్ ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ రాసింది. ఇజ్రాయెల్ ప్రకారం, 7 అక్టోబర్ దాడిలో 251 మంది ఇజ్రాయిలీలు, విదేశీ పౌరులు పట్టుబడ్డారు, 103 మంది ఇప్పటికీ గాజాలో ఉన్నారు.

# కలాపోసన



'అ.. మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాలయ్యా! ఉత్తికే తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటది?'- 'ముత్యాలముగ్గు' సినిమాలో కాంట్రాక్టరు పాత్రధారి రావు గోపాలరావు పలికిన అమృతవాక్కులివి. ముళ్లపూడి వెంకటరమణ కలం నుంచి తూటాల్లా వెలువడిన మాటలివి. తెలుగునాట అమిత జనాదరణ పొందిన పది సినిమా డైలాగుల జాబితాను ఎవరైనా రూపొందిస్తే, ఈ డైలాగుకు అందులో తప్పకుండా చోటు దక్కి తీరుతుంది. నిజమే! ఊరకే తిని తొంగున్నట్లయితే, మనిషికీ గొడ్డుకూ ఏమాత్రం తేడా ఉండదు. గొడ్డుకు లేని బుద్ధి మనిషికి ఉంది. మనిషిని ఇతర జంతుతతి నుంచి వేరు చేసేది ఆలోచనా శక్తి మాత్రమే! ఆలోచనకు పదునుపెట్టే సాధనం సృజనాత్మకత. మనిషిలోని సృజనాత్మకతకు ఫలితాలే కళలు. కొందరికి జన్మతః కళాభినివేశం ఉంటుంది. అలాంటివారు సునాయాసంగా కళలను కైవసం చేసుకోగలుగుతారు. ఇంకొందరు అభిరుచితో సాధన చేసి కళల్లో రాణిస్తారు. అభినివేశం, సాధన లేకున్నా, చాలామంది కళలను ఆస్వాదిస్తారు. కలిగిన ఆసాములు కళలను ఆదరిస్తారు. కళలు అరవై నాలుగు అని వాత్స్యాయనుడు చెప్పాడు. వీటిలో చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, నృత్యం, కవిత్వం అనే ఐదింటి కళలూ లలితకళలుగా గుర్తింపు పొందాయి. లలితకళలు మనుషుల భావోద్వేగాల అభివ్యక్తికి అందమైన సాధనాలు. మనుషులు తమ ఆలోచనలను, ఆనంద విషాదాది భావోద్వేగాలనుబీ తమ కాల్పనిక ఊహాజగత్తులోని విశేషాలను, తమ సృజనాత్మకతను ఇతరులతో పంచుకోవడానికి కళలను ప్రదర్శిస్తారు. పురాతన నాగరికతలు ఊపిరి పోసుకోక మునుపటి నుంచే మనుషులు కళల ద్వారా తమ ఉద్వేగాలను చాటుకోవడం మొదలుపెట్టారు. మాటలాడటం ఇంకా నేర్చుకోని ఆనాటి మానవులు బొమ్మల ద్వారా తమ ఆలోచనలను వెల్లడించేవారు. పాతరాతి యుగం మానవులు రాతిగుహల గోడల మీద చిత్రించిన చిత్రాలే ఇందుకు ఆనవాళ్లు. నాగరికతలు మొదలైన నాటి నుంచి నేటి వరకు కళలకు- ముఖ్యంగా లలితకళలకు జనాదరణ ఉంది. కళలు ఏవైనా సరే, వాటి ప్రయోజనం ఒక్కటే - ఆత్మప్రక్షాళన. 'దైనందిన జీవితంలో మన ఆత్మలపై పేరుకున్న ధూళిని శుభ్రం చేయడమే కళ ప్రయోజనం' అంటాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. కళలు భావోద్వేగాల ప్రసారమాధ్యమాలు మాత్రమే కాదు, ఆత్మప్రక్షాళనకు ఉపకరించే సాధనాలు కూడా! కళలు మనుషుల జీవితాలను సౌందర్యభరితం చేస్తాయి. కళలు విలువలు నేర్పుతాయి. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లతో అలజడికి గురైన మనసుకు సాంత్వన నిస్తాయి. కళలు జీవితాన్ని చైతన్యవంతం చేస్తాయి. ఇంతేకాదు, కళలు సామాజిక అన్యాయాలను ఎత్తి చూపుతాయి. ఆలోచన రేకెత్తిస్తాయి. ఆత్మవిమర్శ దిశగా మనుషులను ప్రేరేపిస్తాయి. కళలు సమాజాన్ని మరింత నాగరికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. సమాజంలోని రకరకాల సంస్కృతులకు చెందిన సమూహాల గుండెచప్పుడును వినిపిస్తాయి. కళలు సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. 'కళ చాలా విశాలమైనది. మనుషుల తెలివి చాలా ఇరుకైనది' అంటాడు ఇంగ్లిష్ కవి అలెగ్జాండర్ పోప్. ప్రపంచం తీరుతెన్నులను చూస్తుంటే, ఆయన మాట నిజమేననిపిస్తుంది. సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనికొచ్చే లక్షణం కళలకు ఎంతో కొంత ఉన్నమాట వాస్తవమే అయినా, ప్రపంచవ్యాప్తంగా కళాకారులు అసంఖ్యాకంగా కళాసృజన కొనసాగిస్తూ వస్తున్నా, ఈ ప్రపంచం మారాల్సిన పద్ధతిలో ఇంకా మారలేదు. మనుషుల కురచ బుద్ధులు కూడా మారలేదు. బహుశా, జనాభాలోని అత్యధికులు కళలను ఒంటబట్టించుకోకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. కళలకు ఆదరణలేని దేశాలు నిరంతరం అలజడులు, అశాంతితో అలమటించే పరిస్థితులను చూస్తూనే ఉన్నాయి. అఫ్గానిస్తాన్‌లోని తాలిబన్ నాయకులు సంగీత ప్రదర్శనలపై నిషేధాజ్ఞలు విధించారు. అక్కడి పరిస్థితులు మనకు తెలియనివి కావు. చిత్రకళా ప్రదర్శనలపై నానా రకాల ఆంక్షలు ఉన్న ఉత్తర కొరియా పరిస్థితులు కూడా మనకు తెలిసినవే! స్వేచ్ఛ లేనిచోట కళలకు ఊపిరాడదు. ఇక స్వేచ్ఛే ఊపిరిగా బతికే కళాకారుల పరిస్థితి ఆంక్షలున్న చోట ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు.

నియంతృత్వ దేశాల్లో మాత్రమే కాదు, ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకుంటున్న చాలా దేశాల్లోనూ కళాకారులు పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్న పరిస్థితులు లేవు. కళలన్నీ కళాకారుల ఆత్మావిష్కరణలే! అందుకే, 'అన్ని కళలూ కళాకారుల ఆత్మకథలే! ముత్యం ఆల్చిప్ప ఆత్మకథ' అంటాడు ఇటాలియన్ దర్శకుడు ఫెడెరికో ఫెలినీ. ఆంక్షలు లేనిచోట మాత్రమే కళాకారుల ఆత్మావిష్కరణకు అవకాశాలు అపరిమితంగా ఉంటాయి. కాల ప్రవాహంలో ప్రపంచంలోని మిగిలిన మార్పులతో పాటే కళలు కూడా మారుతూ వస్తున్నాయి. కళల్లో ప్రాచీన కళ, ఆధునిక కళ అనేవి కాలానికి సంబంధించిన కొండగుర్తులు మాత్రమే! కళల అస్తిత్వం నిరంతరం. స్వేచ్ఛలేని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల, ఆధునిక జీవనశైలిలోని తీరిక దొరకని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల మనుషులు కళలకు దూరమవుతున్నారు. దొరికే కొద్దిపాటి తీరిక సమయాన్ని టీవీ, స్మార్ట్‌ఫోన్ వంటివి అందించే యాంత్రిక వినోదంతో సరిపెట్టుకుంటున్నారు. ఫలితంగా మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు. అయితే, కళాస్వాదన, కళా సాధనల వల్ల మనుషుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవల బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. మరందుకే మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాల! లేకపోతే బతుకులు గొడ్డుదేరిపోవూ!